# తెలంగాణ కిరణం

ఆదివారం, ఆగష్టు 11, 2024

ప్రజల కోసం - మాఅక్షరం

సంపుటి : 14 సంచిక : 86 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda


## త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ

**- మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం - విధివిధానాలపై కసరత్తు**



**హైదరాబాద్ :** ఏళ్లుగా తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేసింది. అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఇదే అంశంపై రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయ్యింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఇతర మంత్రులు, సంబంధిత శాఖా అధికారులు హాజరయ్యారు. రేషన్ కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు కొత్త రేషన్ కార్డుల మంజూరీపై సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం భేటీకి చైర్మన్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ హాజరయ్యారు.తెల్లరేషన్ కార్డుల పంపిణీకి విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నర, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు ప్రామాణికంగా తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే

2లో ▶

## వయనాడ్ బాధితులకు అండ

**- క్షతగాత్రులకు మోడీ పరామర్శ - ఏరియల్ సర్వే ద్వారా విలయ ప్రాంత వీక్షణం**

**- సీఎం పినరయ్‌తో కలిసి సమీక్ష - అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రధాని హామీ**





**తిరువనంతపురం :** కేరళలో ప్రకృతి ప్రకోపానికి బలైన వయనాడ్ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వారికి తగి సహాయం అందిస్తామని అన్నారు. వయనాడ్ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని మోదీ పరామర్శించారు. అనంతరం కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, కేంద్రమంత్రి సురేష్ గోపి, ఇతర యవనాడ్ ఉన్నతాఅధికారులతో ప్రధాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. వయనాడ్‌లో కొండచరియలు విగిరిపడినప్పటి నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందలమంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈ దుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితులకు చెప్పినట్లు తెలిపారు. 'ఈ రోజు నేను రిలీఫ్ క్యాంపులో బాధితులను స్వయంగా కలిశాను. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించాను. వారు చాలా కష్ట పరిస్థితిలో ఉన్నారు. వయనాడ్ విలయంలో చిక్కకున్న వారికి అండగా నిలవాలి. అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అ అండ దక్కగలదు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి. ఆప్తులను కోల్పోయిన వారికి అండగా నిలుద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తాం అన్నారు. సంఘటన జరిగిన రోజు ఉదయం నేను సిఎం పినరయి విజయన్‌తో మాట్లాడాను. మేము సహాయం అందజేస్తామని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాను. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్. సైన్యం, పోలీసులు, వైద్యులు, ప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సహాయం చేయడానికి ప్రయత్నించారు. మృతుల కుటుంబీకులు ఒంటరిగా లేరని నేను హామీ ఇస్తున్నాను. వారికి మేము అండగా ఉన్నాం. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోందని తెలిపారు. వయనాడ్ కొండచరియల ప్రకృతి విపత్తును ప్రధాని మోదీ

2లో ▶

### గూగుల్ ప్రధాన కార్యాలయంలో

## సిఎం రేవంత్

**- పలు అంశాలపై అధికారులతో చర్చ**

**- సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం**



**హైదరాబాద్ :** అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (అఓ ఖీ।లజీనిబిఠ ఖీ।టటా), మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు.

2లో ▶

### రుణమాఫీతో

## రైతు ముఖాల్లో ఆనందం

**- గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తికి 431.50 కోట్లు విడుదల**

**- రైతు అవగాహనా సదస్సులో మంత్రి పొన్నం**



**సిద్దిపేట:** దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరంలో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అక్కన్నపేట మండలం రామవరం రైతు వేదిక క్లస్టర్‌లో మంత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన పొన్నం.. ఇప్పటికే లక్షన్నర లోపు ఉన్నవారికి రుణమాఫీ జరిగిందన్నారు. వచ్చే వారం రోజుల్లో 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు. వ్యవసాయంలో సంప్రదాయ పంటల్లో వచ్చే ఆదాయం కన్నా అధిక ఆదాయం రావాలంటే భిన్నమైన పంటలు వేయాలని మంత్రి సూచించారు. మీకు కావాల్సిన పథకాలపై దరఖాస్తు చేసుకున్న నుంచి బ్యాంక్ లోన్ల వరకు అన్ని ప్రభుత్వం చూసుకుంటుందని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టుకి 431.50 కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేసి రైతుల ముఖాల్లో ఆనందం చూడాలన్నారు. ఈ క్రమంలో వారం రోజుల్లో రూ. 2లక్షల వరకూ రైతు రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచారని మంత్రి కొనియాడారు. ఇప్పటికే రూ.లక్ష లోపు, రూ. 1.50లక్షల లోపు రుణాలు ఉన్న రైతులకు మాఫీ చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. వచ్చే వారం రోజుల్లోగా రూ. 2లక్షల వరకు మాఫీ చేసి అన్నదాతలకు అండగా నిలుస్తామని

2లో ▶

## ప్రాజెక్టులు నిండుకోవండతో ప్రభుత్వం అప్రమత్తం

**- అన్నింటా జల విద్యుత్ ఉత్పత్తిని పెంచండి**

**- అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష**



**హైదరాబాద్ :** జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ఠ విద్యుత్ ఉత్పత్తికి చీఫ్ ఇంజినీర్లు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతోపాటు పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందున వీలైనంత ఎక్కువ ఉత్పత్తిపై థర్మల్, హైడల్ ప్రాజెక్టుల సీఈలు దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

2లో ▶

### సుంకిశాల ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో

## విచారణకు డిమాండ్

**- రాహుల్ గాంధీకి కేటీఆర్ ప్రశ్నాస్త్రాలు**



**హైదరాబాద్** సుంకిశాల ప్రమాదానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఫల్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణ చేశారు. మున్సిపల్ శాఖ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నది సీఎం రేవంత్ అని పేర్కొన్నారు. సుంకిశాల ప్రమాదంపై జ్యుడీషియల్ విచారణ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆ నిర్మాణ సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని సైతం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ ప్రశ్నాస్త్రాలు సంధించారు. కోట్లాది రూపాయల నష్టం జరిగినా, సుంకిశాల ప్రమాదాన్ని చిన్నదిగా చూపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రమాదాన్ని చిన్నది అంటూ కప్పిపుచ్చే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు ? సుంకిశాల ప్రమాదానికి బాధ్యులు ఎవరో తెలుపాలని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇష్టరీతిన పనులు చేసిన కాంట్రాక్టర్ సంస్థను బ్లాక్ లిస్ట్ చేయకుండా తెలంగాణ ప్రభుత్వాన్ని ఎవరు, ఎందుకు ఆపుతున్నారో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. సుంకిశాల అంశంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేందుకు రాష్ట్ర

2లో ▶

## బతుకమ్మ కానుకపై రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

**- బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ నిలిపేయనున్న రేవంత్ సర్కార్**

**- బతుకమ్మ చీరల స్థానంలో ఎదైనా బహుమతి ఇవ్వాలని యోచన**

**- నగదు రూపంలో ఇవ్వాలా, గిఫ్ట్ రూపంలో ఇవ్వాలా అని సమాలోచనలు**



**హైదరాబాద్** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ పండుగ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులకు పెద్ద సంబురం కావటంతో వారికి ప్రభుత్వం తరపున కానుకలు ఇచ్చి వారి సంతోషంలో భాగం కావాలని యోచిస్తోంది. గతంలో బీఆర్ఎస ప్రభుత్వ హయాంలోనూ ఆడపడుచులకు బతుకమ్మ కానుక కింద చీరలు అందించారు. అయితే ఈ బతుకమ్మ చీరల వ్యవహారంలో అవినీతి జరిగిందని చీరల్లో నాణ్యత లేదని, వాటితో ఆడపడుచులు సంతృప్తిగా లేరన్న వాదనలు పెద్ద ఎత్తున రావటంతో రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. బతుకమ్మ పండుగకు ఈసారి నుంచి చీరలను పంపిణీ చేయొద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. అయితే చీలరకు బదులుగా ఏం ఇస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఏదైనా బహుమతి ఇద్దామా ఒకవేళ ఇస్తే ఏ రూపంలో ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. నగదు రూపంలో ఇవ్వాలా లేదా వస్తు రూపంలో ఇవ్వాలా అన్నదానిపై కూడా ప్రభుత్వం

2లో ▶

## కెటిఆర్ జైలు కెళ్లడం ఖాయం

**- ఆ పని రేవంత్ చూసుకుంటారు**

**- బిఆర్ఎస్,బిజెపి విలీనం అంతా ట్రాష్**

**- బిఆర్ఎస్ ఔట్‌డేటెడ్ పార్టీ అన్న బండి**



**హైదరాబాద్ :** మాజీ మంత్రి కేటీఆర్ కు జైలు తప్పదని, ఆయన చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసునని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ విలీనం వార్తలను ఆయన కొట్టి పారేశారు. బిఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. కేటీఆర్ ను జైలుకు పంపే పనిని సీఎం రేవంత్ రెడ్డి చూసుకుంటారని చెప్పారు. తనతోపాటు ఎందరో బీజేపీ కార్యకర్తలను నాయకులను కేటీఆర్ జైల్లో వేసి హింసించారని దానిని తానింకా మర్చిపోలేదని అన్నారు. బీఆర్ఎస్ బీజేపీతో చర్చలు జరిపినట్టు వస్తున్నవి ఫేక్ న్యూస్ అని అన్నారు. బీఆర్ఎస్ ఓ ఔట్ డేటెడ్ పార్టీఅని అన్నారు. కవిత బెయిల్ కు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీకి ఏమైనా సంబంధం ఉందా..? అంటూ ప్రశ్నించారు. కోర్టు అంశాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదని చెప్పారు. రాష్ట్రంలో నిజాయితీగా పనిచేసే ఐపీఎస్ లకు ఇప్పటికీ పోస్టింగ్ ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు.

2లో ▶

# ఘనంగా.. నాగుల పంచమి



**గద్వాల, ఆగస్టు 10, (తెలంగాణ కిరణం):** నాగులపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలు ఆలయాల ప్రాంగణాల వద్ద, గ్రామశివారులో ఉన్న నాగదేవతల వద్ద భక్తులు పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు బాగా పండాలని, తమను చల్లగా చూడాలని నాగదేవతకు పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోశారు.

## "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పాలాభిషేకం



**(గోదావరిఖని) ఆగస్టు 10, తెలంగాణ కిరణం విలేఖరి:** స్థానిక 46 డివిజన్ కాకతీయ నగర్ లోని స్వతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద బీజేపీ స్టేట్ ఆదేశాలమేరకు "హర్ గర్ తిరంగా" స్వతంత్ర దినిత్సవాల కరిక్రమ్ లో భాగంగా స్వతంత్ర సమరయోధులు,శుభాష్ చంద్రబోస్ విగ్రహ్రం నీ నీటి తో శుద్ధి చేసి, పాలాభిషేకం చేసిన అనంతరం పూలమాల వేసి వారి యొక్క మరియు ఇతర స్వంత్ర సమర యోధులను కూడా వారి బలిదానాలను,త్యాగా లను గుర్తు చేసుకకోవడం జరిగింది వారి జీవిత గాథలు రాబోయేతరాలకు స్వూర్తి దాయకం అని వారూ ఎలవేళల చిరస్మానియులు అని మాట్లడుతూ.. తెలియచేసారు స్టేట్ ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ కాసేపేట శివాజీ, స్టేట్ మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమరపు లావణ్య,సీనియర్ నాయకులు పెద్దపల్లి రవీందర్,సుల్వ లక్ష్మీనారాయణ, శివరాం, మండల అదేక్ష్యులు నవిన్ గౌడ్, సునీల్, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్ని వర్గాలకు చేయూత అందిస్తున్నాం



**(గోదావరిఖని) ఆగస్టు 10 తెలంగాణ కిరణం విలేఖరి:** వాళ్ల హరీష్ రెడ్డి (విహెచ్ఆర్) ఫౌండేషన్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేయూత అందిస్తున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు, పాలకుర్తి మాజీ ఎంపీపీ వాళ్ల అనసూయ- రాంరెడ్డి అన్నారు. గోదావరిఖనిలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత ఐదేళ్ల నుంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంలో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్న పేద, మధ్య తరగతి వర్గాలకు అండగా ఉంటున్నామని అన్నారు. విద్య, వైద్యం నిరుపేద కుటుంబాలకు అన్ని రకాలుగా చేయూత అందిస్తున్నామన్నారు. సేవే పరమావధిగా ఫౌండేషన్ ప్రతినిధి వాళ్ల హరీష్ రెడ్డి నిరుపేదలకు చుక్కానిలా ఉంటున్నాడని పేర్కొన్నారు. అనంతరం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రామగుండం ఇంచార్జ్ సిగిరి రాము, ఫౌండేషన్ సభ్యులు సిగిరి తిరుపతి, యుగంధర్, డి తిరుమల్, బొల్లం మధు, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు బైరం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడి సత్యనారాయణ, ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు పూదరి కుమార్, దొబ్బల శేఖర్, టి.రాజ్ కుమార్, గంట రవి, ఏ కుమార్, దండే వేణు, మధుకర్, తిరుపతి రెడ్డి, మిక్కిలి శ్రీనివాస్, కృష్ణ, నరసింహ చారి, వరుణ్ , శ్రీమాన్, పర్స శ్రీనివాస్, శంకర్ లతోపాటు విహెచ్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ వెంకటశ్రీను బదిలీ

**- ఘనంగా వీడ్కోలు పలికిన పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు**



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 10, (తెలంగాణ కిరణం ప్రతినిధి)** :యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా బాధ్యతలు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా వెంకట శ్రీను కు పూలమాలలు వేసి శాలువాతో కప్పి సన్మానించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి బయటకు వెళ్ళేటప్పుడు కూడా లోపలి నుండి బయటకు వచ్చే వరకు వెంకటశ్రీను పై పోలీస్ సిబ్బంది పూలు చల్లి విడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలేరు ఎస్ఐ గా వెంకటశ్రీను ఆలేరు పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో చేపట్టిన చర్యలు, ఆయన చేసిన సేవలను కొనియాడారు.పోలీసు సిబ్బంది తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులుపుట్ట మల్లేష్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకుడు కర్రె అశోక్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ యువత నాయకులు పల్లె మహేష్, ఎలుగల వంశీ, ఎండి. గోరేమియా, జంగిటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# సుంకిశాల ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్

ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తుందో చెప్పాలని ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీపై ప్రశ్నల వర్షం కురిపించారు కేటీఆర్. 'సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత వల్లనే సుంకిశాల ప్రమాదం జరిగింది. ఈ విషయం ముందే తెలిస్తే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ నేతలు ఎందుకు ప్రస్తావించలేదు. ప్రభుత్వం తప్పు లేకుంటే ఈ విషయాన్ని ఎందుకు రహస్యంగా ఉంచారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ప్రకటన చేయగానే, సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రకటన చేశారు. కానీ సుంకిశాల ప్రమాదంపై ఎందుకు ప్రస్తావించలేదు. అధికారులు చెప్పిన వినకుండా గేట్లు అమర్చడంతో ఇది జరిగింది. సుంకిశాల ప్రమాదం తమ తప్పిదమని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అంగీకరించడం లేదని' కేటీఆర్ శుక్రవారం తెలంగాణ భవన్ లో ప్రశ్నించడం తెలిసిందే.

# త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ

పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలుగా నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో భూములను కాకుండా వార్షిక ఆదాయాన్ని ఆధారంగా రేషన్ కార్డు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీలో లబ్దిదారుల ఎంపికకు విధి విధానాల రూపకల్పనలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయనున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలి సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. వాందరికీ సమాచారం చేరేలా లేఖలు రాయాలని అధికారులను ఆదేశించింది మంత్రివర్గ ఉపసంఘం. తెల్ల రేషన్ కార్డుల జారీ కోసం సక్సేనా కమిటీ సిఫారసుల పరిశీలించడం, దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డుల అర్హత ప్రమాణాలను పరిశీలించాలను అధికారులను మంత్రులు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డు ఉండి తెలంగాణలోనూ వైట్ రేషన్ కార్డు ఉంటే తీసివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్ష వార్షిక ఆదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు, లేదా చెలక 7.5 ఎకరాల లోపు భూమి ఉన్నవారినే ఎంపిక చేయాలని ప్రతిపాదించారు. పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల గరిష్ట వార్షికాదాయం ఉన్న వారినే అర్హులుగా నిర్ణయించాలని సూచించారు. అన్ని పార్టీలు, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకోవాలని ఉపసంఘం నిర్ణయించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలకు లేఖలు రాసి సూచనలు తీసుకోవాలని నిర్ణయించింది. రెండు రాష్ట్రాల్లో రేషన్ కార్డులున్న వారికి ఆప్షన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సక్సేనా కమిటీ సిఫారసులను రేషన్ కార్డుల మంజూరుకు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులుండగా.. పెండింగులో 10 లక్షల దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.

## ఫ్యామిలీ డాక్టర్ పోగ్రామ్‌ను సందర్శించిన డిస్ట్రిక్ నోడల్ అవసర్




**రుద్రవరం:** పి,హెచ్,సి పరిధిలోనియల్లావత్తులలో జరిగే ఫ్యామిలి డాక్టర్ ప్రొగ్రామును. డిస్టిక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ తీ జగదీస్ రెడ్డి పరివేక్షించడము జరిగింది...ఈ సందర్భంగా ఫ్యామిలి డాక్టర్ పోగ్రాములో, బీపి, షుగర్, పేషంట్లకు ప్రతి నెలకు సరిపడు మందులు, టాబ్లెట్స్ ఇస్తున్నార లేదా అని తెలుసుకోవడము జరిగింది...మరిము సీజనల్ వ్యాధులకు ముందులు ఇస్తున్నార లేదా అని తెలుసుకోవడం జరిగింది....అది విధంగా: లెప్రసి సర్వే, స్టాప్ డయోరియా డ్రై డే ఫ్రైడ్,వాటర్ టెస్టింగ్ మరియు రికార్డులను పరిశీలించి, డాక్టర్ శివమోహన్ ద్వారా తెలుసు కోవడము జరిగింది...ఈ కార్యక్రమంలో శాంతి, ,కిరణ్, డేటా ఎంట్రీ ప్రశాంత్.. కలామ్ బాష, జ్యోతి, రవణమ్మ ఆశ వర్క లు పాల్గొన్నారు.....

# అణగారిన వర్గాలకు కూటమి అండగా నిలుస్తుంది



**తాడేపల్లిగూడెం :** ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌తాడేపల్లిగూడెం, అనగారిన వర్గాల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం లోని బివిఆర్ కళా కేంద్రంలో శనివారం రాత్రి సింగం బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుని గిరిజనులు ఎస్సీలు రాజ్యాధికారం దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. కులం పేరుతో కొందరు స్వార్థపరులు చేసే పనుల వల్ల అణగారిన వర్గాల్లో వెలుగు దూరమవుతుందని ఎస్సీ ఎస్టీల కోసం రచించిన చట్టాలు నిర్వీర్యం చేసే దిశగా వారి ప్రవర్తన ఉంటుందన్నారు. నేడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేసే దిశగా పనిచేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం ఆయన రచించిన ఓ కవితను చదివి వినిపించారు. బిజెపి తాడేపల్లిగూడెం కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాదు దేశంలోనే అత్యున్నత స్థాయి పదవిని ఎస్టీలకు ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెందుతుందని ఆదివాసీల కోసం కేటాయించిన చట్టాలను గౌరవించి వారి అభ్యున్నతికి తాము కృషి చేస్తామని పేర్కొన్నారు. ముందుగా గిరిజనుల సంప్రదాయం నృత్యాలతో పట్టణంలో ర్యాలీ ఆకట్టుకుంది. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొండారెడ్డ నరహరి వరప్రసాద, దెందులూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ ఘంటసాల వెంకటలక్ష్మి, గిరిజన అవార్డు గ్రహీత సింగం పట్టాభి, ఏపీ ఎస్టీ సంక్షేమ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం సత్యనారాయణ, అఖిల భారత గిరిజన ఉద్యోగ సంఘ జాతీయ అధ్యక్షులు దేవరకొండ వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు కైలా శివ సత్యనారాయణ, ఏపీ ఎస్సీ ఎస్టీ గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సింగం సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు సింగం రుద్రయ్య తదితరులు మాట్లాడారు.

# గూగుల్ ప్రధాన కార్యాలయంలో సిఎం రేవంత్

తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందన్నారు. హైదరాబారద్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

# వయనాడ్ బాధితులకు అండ

శనివారం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. ఢిల్లీ నుంచి విమానంలో కేరళకు బయలుదేరిన ప్రధాని.. ఉదయం 11 గంటలకు కన్నూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ రిసీవ్ చేసుకున్నారు. అక్కడ నుంచి ఓ ప్రత్యేక విమానంలో వయనాడ్ బయలుదేరారు. కొండచరియలు సంభవించిన చూరల్ మలా, మండక్కై ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. రెస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల గురించి అధికారులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను కలుసుకోని మాట్లాడారు. వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విళయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అధికారులతో కేంద్ర సహాయం గురించి చర్చించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను కలుసుకున్నారు. తర్వాత ప్రాణాలతో బయటపడిన వారిని కలిసి కొండచరియల విధ్వంసం గురించి తెలుసుకోనున్నారు. ఆయనతోపాటు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

# ప్రాజెక్టులు నిండుకోవండతో ప్రభుత్వం అప్రమత్తం

ఈ సందర్భంగా ఆయన థర్మల్, హైడల్ విద్యుత్ ఉత్పాదకతకు సంబంధించి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఆ శాఖల సీఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిప్లాంట్‌లో కనీసం 17రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు నిబద్ధతతో పని చేయాలని స్పష్టం చేశారు. పనిలో నిర్లక్ష్యం, అలసత్వాకి తావు లేదని హెచ్చరించారు. విద్యుత్ శాఖ అంటేనే ప్రజల కోసం నిరంతరం పనిచేసే శాఖ అని చెప్పుకొచ్చారు. 24/7 పని చేయాల్సిన అత్యవసర శాఖ అనే విషయాన్ని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలని హితవుపలికారు. విద్యుత్ ఉత్పత్తిలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి విక్రమార్క అధికారులకు చెప్పారు. సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, తద్వారా ఏర్పడిన నష్టం గురించి అధికారులకు వివరించారు. ఇకపై నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదని చెప్పారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదకతకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖలో పని చేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వినేందుకు, పరిష్కరించేందుకు తాను 24గంటలూ అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఒకవేళ తాను అందుబాటులో లేకుంటే సమస్యలను విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో జేఎమ్డి శ్రీనివాస్, ఎనర్జీ ఓఎస్డీ సురేందర్ రెడ్డి, జెన్కో డైరెక్టర్లు, సీఈలు హాజరయ్యారు.

# రుణమాఫీతో రైతు ముఖాల్లో ఆనందం

చెప్పుకొచ్చారు. సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ రాని వారు ప్రతిపక్షాల మాటలకు భయపడి ఆందోళనకు గురి కావద్దని సూచించారు. నగదు జమ కాని వారు కంగారు పడొద్దని, మాఫీకి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి చెప్పారు. గృహ జ్యోతి పథకం కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ అందని లబ్దిదారులు స్థానిక మండల కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని మంత్రి పొన్నం చెప్పారు. వ్యవసాయంలో మంచి లాభాలు ఆర్జించాలంటే సంప్రదాయ పంటలకు భిన్నంగా వాణిజ్య పంటలు వేయాలని రైతులకు సూచించారు. అధిక ఆదాయం పొందేందుకు భిన్నమైన పంటలు ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు.

# బతుకమ్మ కానుకపై రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

సమాలోచన చేస్తోంది. మరోవైపు ఈ బతుకమ్మ బహుమతి ఎవరెవరికి ఇవ్వాలి అందుకు ఎలాంటి అర్హతలు ఉండాలన్న విషయంపైనా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ కోసం ఏటా సుమారు 370 కోట్లు కేటాయించినట్టు తెలుస్తోంది. అటు ఆడపడుచులకు బతుకమ్మ కానుక ఇవ్వటంతో పాటు మరోవైపు నేతన్నలకు ఉపాధి కల్పించినట్టవుతోందని ఈ చీరలు పంపిణీ చేసింది గత సర్కార్. అయితే ఈ బతుకమ్మ చీరల కోసం విడుదల చేసిన నిధులు పక్కదారి పట్టినట్టుగా ఆరోపణలు వచ్చాయి. మరోవైపు నాణ్యతలేని చీరలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన మహిళామణులు వాటిని రోడ్డుపైనే దహనం చేసిన ఘటనలూ ఉన్నాయి. అయితే ఈ చీరలు ఇవ్వటం కంటే అందుకు ఖర్చు చేసిన నగదు చేతికి ఇస్తే పండుగ ఖర్చులకు ఆసరాగా ఉంటాయన్న వాదన కూడా ప్రజల్లో నుంచి వచ్చింది. మరోవైపు కొన్ని పండుగలకు ఇచ్చినట్టుగా ప్రత్యేక బహుమతులు ఇవ్వాలని మహిళలు కోరారు. ఏపీలో సంక్రాంతి పండుగకు ఉచితంగా చక్కెర, నూనె, బెల్లం, నెయ్యి, శనిగలు, కందిపప్పు పంపిణీ చేశారు. ఏపీలోలాగే ఇక్కడ కూడా పండుగకు అవసరమయ్యే వస్తువులను అందిస్తే ఎలా ఉంటుందన్న యోచన కూడా ప్రభుత్వం చేస్తోంది. మరోవైపు ఇలాంటి కార్యక్రమాల్లో అవినీతి కూడా జరిగే అవకాశం ఉండటంతో నేరుగా ప్రజల అకౌంట్లలోనే పండుగ కానుకగా ఎంతో కొంత మొత్తం జమ చేస్తే సరిపోతుందన్న వాదన కూడా వినిపిస్తోంది. ఈ విషయంపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా మారింది.

# కెటిఆర్ జైలు కెళ్లడం ఖాయం

బిఆర్ఎస్ కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ పోస్టింగులు ఇస్తునారని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు మధ్య పెద్దగా తేడా ఏమిలేదని, అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని బండి సంజయ్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడి కోసమే అమెరికా వెళ్లారనటం సరికాదని బండి అన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారని, అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది వాళ్ల పై ఆధారపడి ఉంటుందని అన్నారు.

అసదుద్దీన్ ఓ వైసీ ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చా లా చోట్ల కబ్జా చేశారని విమర్శించారు. సవరణ బిల్లు ఆమోదం పొందితే అన్ని విషయాలు బయటికి వస్తాయని విరించారు. వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారని.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే... వాస్తవాలన్నీ బయటకు వస్తాయన్నారు.

బీజేపీ స్టేట్ చీఫ్ ఎవరనేది జాతీయ అధ్యక్షుడు నడ్డా డిసైడ్ చేస్తారని అన్నారు. అధినాయకత్వం నిర్ణయమే పార్టీకి శిరోధార్యమని చెప్పారు.కాంగ్రెస్‌లో లుకలుకలు మొదలయ్యాయని.. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారు.. ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు. హైకమాండ్ ఎవర్నిబీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా నియమిస్తే వారి నేతృత్వంలో పని చేస్తామన్నారు.

### అందె దశరథ అంతిమయాత్రలో పాల్గొన్న

# బాల్య మిత్రులు



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు10, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన అందే దశరథ అనారోగ్యానికి గురై స్వగృహంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రాథమిక పాఠశాల బాల్యమిత్ర బృందం శారాజిపేట ప్రాథమిక పాఠశాల 1988-1989 టెన్త్ బ్యాచ్ మిత్ర బృందం శనివారం దశరథ పార్థివదేహానికి పూల మాలలు వేసి , ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలుపుతూ దశరథ అంతిమయాత్రలో పాల్గొని, పార్థివ దేహాన్ని భుజాలపై మోస్తూ చిన్ననాటి జ్ఞాపకానులను నెమర వేసుకున్నారు. చిన్న వయసులో చనిపోవడం బాధాకరమని అన్నారు. బాల్య మిత్రుడిని కోల్పోవడం పట్ల మిత్ర బృందం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంతిమయాత్రలో బాల్య మిత్రులు సముద్రాల (ఐడియా) శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది ఐల కొమరయ్య,వడ్డేమాన్ శ్రీనివాస్, దూడల ఆంజనేయులు, చింతకింది బలరాం, బాలస్వామి అంతోని,ఎలగందుల నరసింహులు, మల్లేశం, వేణుగోపాల్ రెడ్డి, బాల్య మిత్రులుకుటుంబ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న చిన్ననాటి మిత్రులు



(గోదావరిఖని) ఆగస్టు 10 తెలంగాణ కిరణం విలేకరి: గోదావరిఖని ఆర్కే గార్డెన్ లో జరిగిన జూపల్లి ప్రశాంత్ రావు, శ్రావణి వివాహ వేడుకలకు వెంకట్రావు పల్లి శ్రీ శాతవాహన విద్యానికేతన్ చిన్ననాటి స్నేహితులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ కంది నాగరాజు, పెండ్లి రమణారెడ్డి,గోపురవీందర్ రెడ్డి, రాజేందర్, రాజేశం, రమేష్, నర్సింగ రావు, వసంత,అరుణ,వెంకటరెడ్డి ,వెంకట లక్ష్మి, అనిల్ కుమార్ సార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో 48వ రోజు అన్నదాన కార్యక్రమం



**వేములవాడ, ఆగస్టు 10, (తెలంగాణ కిరణం విలేకరి):** దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున 48వ రోజు పొన్నం తిరుపతి గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు అందించిన మరియు గజ్జల హర్షిత గారి కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ, కూరగాయల శర్నాయ్ మౌర్య, గార్ల, మరియు శాశ్వత దాతలు నగుబోతు రవీందర్ జ్యోతి (భాను ఏజెన్సీస్)వారి సహాయంతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 80మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తోట శ్రీకాంత్, గారు అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు గాను ఇతర సేవ కార్యక్రమాలకు గాను మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోట రాము, తోట రాజేష్, శ్రీకాంత్, బల్గురి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మహిళలకు బ్యాడ్ న్యూస్




ఏపీఎస్ఆర్టీసీ బస్సులో కూడా ఫ్రీ అన్నది ఈనెల 15 నుంచి మొదలు పెట్టాలనుకున్న మరో రెండు నెలలు వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని రాబోయే రెండు నెలల్లో ప్రారంభిస్తామంటూ రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తాజాగా చేసినటువంటి వాక్యాలు వైరల్ గా మారుతున్నాయి.. గడిచిన రెండు రోజుల క్రితం త్వరలోనే అయిపోతుంది అంటూ తెలియజేసిన రవాణా శాఖ మంత్రి నిన్నటి రోజున ఈ విషయాన్ని తెలియజేశారు.దీంతో మహిళలు సైతం కాస్త నిరుత్సాహంతో ఉన్నట్లు తెలుస్తోంది. మహిళలకు ఉచిత ప్రయాణ విషయాన్ని మరో రెండు నెలల ప్రకటిస్తామని చెప్పినప్పటికీ.. కాస్త సమయం తీసుకునేలా ఉన్నట్టుగా కూటమి ప్రభుత్వం కనిపిస్తోంది. అయితే ఇప్పటికే అమ్మబడి విషయాన్ని, మహిళలకు ప్రతినెల 1500 రూపాయలను ఇస్తామంటే చెప్పిన ఇప్పటివరకు వీటి విషయం పైన ఎక్కడ కూటమి ప్రభుత్వం స్పందించలేదు. వీటన్నిటి పైన కూడా సైలెంట్ గా ఉండడంతో వైసీపీ నేతలు కూడా ఈ విషయంపైన ఈ హామీలను నెరవేర్చాలి అంటూ తెలియజేస్తున్నారు.

# హర్ ఘర్ తిరంగా అభియాన్‌ను సక్సెస్ చేయండి

**- నేటి నుండి 15వరకు జరిగే కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాల్సిన బాధ్యత బీజేవైఎం పై ఉంది**

**- సన్నాక సమావేశంలో బీజేవైఎం శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**

**కరీంనగర్, ఆగష్టు 10, (తెలంగాణ కిరణం విలేకరి):** భారత ప్రధాని మోదీ ఇటీవల జరిగిన మన్ కి బాత్ సందర్భంగా ప్రతి ఇంటిపై "హర్ ఘర్ తిరంగా" జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారని, అలాగే పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు తలపెట్టిన హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా బీజేవైఎం ప్రబారి , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాం సన్నాక సమావేశం బిజెపి జిల్లా కార్యాలయంలో శనివారం రోజున బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శ్రేణులను ఉద్దేశించి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. బీజేవైఎం నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా తగిన దిశ నిర్దేశం చేశారు. ముఖ్యంగా హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా ఈనెల 11 నుండి 14 వరకు తిరంగా యాత్ర చేపట్టాలన్నారు. 13 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆగస్టు 12 నుండి 14 వరకు మహనీయుల విగ్రహాలు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆగస్టు 14న విభజన గాయాల స్మారక దినం జరపాలని, అందులో భాగంగా సమ్మేళనాలు సదస్సులు నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యాయాన్ని స్మరించుకునే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు . అలాగే ఆగస్టు 13 నుండి 15 వరకు అమరవీరుల స్మారక చిహ్నాలు విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించాలని సూచించారు. ఆగస్టు 11 నుండి 15 వరకు జరిగే వివిధ కార్యక్రమాలలో బీజేవైఎం శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులైయే విధంగా చూడాలన్నారు . ముఖ్యంగా ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ మీద జాతీయ జెండాను ఎగురవేసి , సెల్ఫీ తీసుకొని హర్ గర్ తిరంగా. కామ్ లో అప్లోడ్ చేసి సోషల్ మీడియాలో విస్తృత ప్రచారాన్ని చేపట్టాలని సూచించారు. దేశాన్ని ఒకటి చేసే ఈ అద్భుత కార్యక్రమంలో అందర్నీ భాగస్వామ్యం చేసేలా చూసి , ప్రోగ్రాం లన్నింటినీ సక్సెస్ చేయాలని బీజేవైఎం శ్రేణులకు ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదరర్శులు ఎడవెల్లి శశిధర్ శ్రీకాంత్ గుండారపు సంపత్ తోట సాయికృష్ణ మహేష్ బొడ్డు అశోక్ ఎడ్ల ప్రసన్న రమేష్ మేకల నరేష్ ఏడవ సాయికృష్ణ సమరసింహ కుమార్ రాము లక్ష్మణ్ ప్రదీప్ అరుణ్ రాజేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం పట్టణ క్రికెట్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం



(గోదావరిఖని) ఆగస్టు 10 తెలంగాణ కిరణం విలేకరి: స్థానిక గోదావరిఖని పట్టణంలోని ఎన్సీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో రామగుండం పట్టణానికి చెందిన నిరుపేద క్రీడాకారుడు షానవాజ్ హుస్సేన్ కు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ క్రికెట్ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న షానవాజ్ హుస్సేన్ కు మొదటగా శాలువాతో సత్కరించి, అనంతరం క్రికెట్ క్రీడా సామాగ్రి కొనుగోలు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలుసుకొని పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుండి క్రీడలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు అతి కొద్ది మంది ఉన్నారని, షానవాజ్ హుస్సేన్ కు క్రికెట్ క్రీడలో మంచి నైపుణ్యం ఉన్నదని, కానీ ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తన దృష్టికి రావడం జరిగిందని, అందుకు షానవాజ్ హుస్సేన్ ఉత్తమ క్రికెట్ ఆడటానికి అవసరమైన క్రికెట్ క్రీడా సామాగ్రి కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తులో క్రికెట్ క్రీడలో ఉన్నత శిఖరాలకు అధిరోహించి, రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ నాయకులు సంకె రాజు నేత, డాక్టర్ గూడ సాయి చందర్, చెన్నూరి నాగరాజు, మక్బూల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో వినూత్నంగా పెళ్లి పందిరిలో రక్తదాన శిబిరం..




ఆళ్లగడ్డ పట్టణంలో నందిని పల్లె గ్రామానికి చెందిన తలారి మహేంద్ర తన వివాహం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించి ఆదర్శంగా నిలిచారు. రక్తదానంపై ప్రజల్ని చైతన్యవంతులు చేసేందుకు ఈ కార్యక్రమం తలపెట్టినట్టు వరుడు తెలిపారు. ఈ సందర్భంగా పెళ్లికి వచ్చిన 20 మంది బంధుమిత్రులతో రక్తదానం చేయించారు. సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వరుడు తలారి మహేంద్రను పలువురు అభినందించారు.

# శ్రీ నారదగడ్డ మఠం ఆస్తుల నిర్వహణపై ప్రజల అభిప్రాయ సేకరణ

- హైకోర్టు ఆదేశాల మేరకు కదిలిన యంత్రాంగం
- భక్తుల అభిప్రాయాలను సేకరించిన రాయచూరు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, జిల్లా అధికారులు
- ఉరవకొండ చెన్న బసవేశ్వర స్వామిని పీఠాధిపతిగా ఉండాలని కోరిన భక్తులు
- పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపిన భక్తులు





**,గద్వాల, ఆగస్టు10, (తెలంగాణ కిరణం):** ధరూర్ మండలంలోని నెట్టెంపాడు గ్రామ సమీపంలో కృష్ణానది మధ్యలో ఉన్న శ్రీ నారదగడ్డ చెన్న బసవేశ్వర స్వామి దేవస్థానానికి పూర్వకాలం నుంచి ఆస్తుల వివాదం నెలకొంది. గత 18 సంవత్సరాల క్రితం కర్ణాటక రాష్ట్రం సిర్వూర్ తాలూకా కొటేకల్ మఠం దేవస్థానానికి సంబంధించిన శివకుమార్ అనే స్వామి నారదగడ్డ చెన్న బసవేశ్వర మఠం దేవస్థానానికి నేనే పీఠాధిపతినని ఆ దేవస్థానకు సంబంధించిన ఆస్తులన్నీ కూడా నాకే చెందుతాయని హైకోర్టులో రిట్ పిటిషన్ నెం. 202656/2014 కేసుకు సంబంధించి కలబురిగి హైకోర్టులో పిటిషన్ వేశారు. రాయచూర్ జిల్లా కలెక్టర్ మరియు తహసిల్దార్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేశాయి. ఈ మేరకు శనివారం కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కలెక్టర్ నితీష్, అడిషనల్ కలెక్టర్ మహబూబ్ బీ, తహసీల్దార్ సురేష్ వర్మ మరియు సంబంధిత అధికారులు సూక్షేత్ర శ్రీ నారదగడ్డ చెన్నబసవేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకొని ఆస్తుల నిర్వహణ పై విచారణ చేపట్టి భక్తుల అభిప్రాయాలను సేకరించారు. ఇందుకు సంబంధించి భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ కర్ణాటక రాష్ట్రం సిర్వూర్ తాలూకా కొట్టేకల్ శివకుమార్ స్వామి వేసిన పిటీషన్ మేము వ్యతిరేకిస్తున్నామని రాయచూరు జిల్లా కలెక్టర్ మరియు సంబందిత అధికారులకు భక్తులు తమ అభిప్రాయాలను తెలిపారు. దీనికి సంబంధించి అనంతపురం జిల్లా ఉరవకొండ చెన్న బసవేశ్వర స్వామినే నారదగడ్డ చెన్న బసవేశ్వర దేవస్థానానికి పీఠాధిపతిగా ఉండాలని వారిని భక్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాయచూర్ జిల్లా కలెక్టర్ నితీష్ మాట్లాడుతూ.. భక్తుల అభిప్రాయా లను విన్న తర్వాత ఈనెల 8వ తేదీన హైకోర్టులో జరిగే వాదోపవాదనలు సూక్షేత్ర నారదగడ్డ చెన్న బసవేశ్వర స్వామి మఠం పిటిషన్ కు సంబంధించి ఆస్తుల నిర్వహణపై భక్తుల అభిప్రాయాలను తప్పకుండా హైకోర్టుకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి అయా గ్రామాల, బూడిద పాడు,నెట్టెంపాడు,నాగర్ దొడ్డీ,ధ్యాగదొడ్డీ,ఉప్పేరు, గార్లపాడు, చింతరేవుల, పెద్దకురం, అనుగొండ, ముస్లాయిపల్లి, సర్జాపురం, యాపలదిన్నె, గాజు లపాడు తదితర గ్రమాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి పుంజల శివశంకర్ సేవలు చిరస్మరణీయం

## - మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పొన్నగంటి మల్లయ్య

**జమ్మికుంట, ఆగస్టు 10 (తెలంగాణ కిరణం విలేఖరి) :** కేంద్ర మాజీ మంత్రి పుంజల శివశంకర్ సేవలు చిరస్మరణీయమని, మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య అన్నారు. శనివారం రోజున, జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని, మోత్కులగూడెం చౌరస్తాలో, మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వెనుకబడిన కులాల వారికి రిజర్వేషన్స్ కోసం నిరంతరం పోరాడి సాధించిన మహానేత, బడుగు బలహీన వర్గాలకు ఆదర్శప్రాయులు మున్నూరు కాపు ముద్దుబిడ్డ కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ జస్టిస్ పుంజాల శివశంకర్ 95వ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా, మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్ లు మాట్లాడారు. న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, కేంద్ర మంత్రిగా పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, సముద్ధరణకు, దేశానికి స్వర్గీయ శివశంకర్ చేసిన సేవలు ఉమ్మడి రాష్ట్రంలో బీసీలకు, జాతీయ స్థాయిలో ఓబీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్స్ సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సమాజంలో అట్టడుగు నుండి వచ్చిన వ్యక్తి శివశంకర్ బీసీల లో 96 కులాలను చేర్చడానికి కృషి చేశారని వారు కొనియాడారు. హైదరాబాద్ లోని, కాచిగూడ మున్నూరు కాపు విద్యార్థుల వసతి గృహం ఏర్పాటు చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకలను మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి రాము, పొన్నగంటి సారంగం, మున్నూరు కాపు సంక్షేమ సంఘం మండల నాయకులు పొనగంటి సంపత్ వి ఏ పి, ఆకుల నారాయణ, ఏబూసి సంపత్, పొనగంటి మల్లయ్య, ఎడ్ల రాజేందర్, ముకుంద సుధాకర్, అప్పాల రవీందర్, పొనగంటి సతీష్, ఏభూషి సంపత్, శేశాల మొగిలి, పొనగంటి సందీప్, పొనగంటి ప్రభాకర్, కాసర్ల సతీష్, పొనగంటి రవీందర్, పొనగంటి అనిల్, గిర్నాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఈటెల జమున జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 10 (తెలంగాణ కిరణం విలేఖరి) :** హుజురాబాద్ మాజీ శాసన సభ్యుడు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున జన్మదిన వేడుకలు, జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాధ ఆశ్రమంలో, బీజేపీ సీనియర్ నాయకుడు ఎర్ర వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆశ్రమంలోనీ పిల్లలకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో, పసుపునూటి శివ, పరశురామ్, ప్రశాంత్, రాజు, అనిల్, కిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**జమ్మికుంట, ఆగస్టు 10 (తెలంగాణ కిరణం విలేఖరి) :** శనివారం రోజున, ఉదయం 06:30 గంటలకు, సీఐ తన సిబ్బందితో జమ్మికుంటలో పెట్రోలింగ్ చేస్తుండగా, దుర్గా కాలనీ జమ్మికుంట లో, ఇసుక ట్రాక్టర్ ఎదురురాగ, అట్టి ట్రాక్టర్ కు ఇసుక తరలించడనికి ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున, పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి కేసు నమోదు చేయనైనది. లిగంపల్లి పాపారావు తండ్రి కిస్తారావు, గండ్రపల్లి గ్రామం ల పై కేసు నమోదు చేసినట్లు, జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

# అదనపు కట్నం కోసం వేధిస్తున్న వ్యక్తుల పై కేసు నమోదు

**జమ్మికుంట, ఆగస్టు 10 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట మండలం, బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన పానుగంటి, రాచపల్లి హేమలత అను ఆమె, తన భర్త శ్రీరాములు తోపాటు. అత్త కృష్ణమ్మ కుటుంబ సభ్యులు, వెంకటయ్య, పరమేశ్వర్, ఆడబిడ్డ అలివేలు అను వారు పై కోర్టు నుండి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు సిఐ గారు తెలిపారు. జమ్మికుంట మండలంలోని, బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన హేమలత, నాగర్ కర్నూల్ జిల్లా, బల్మూరు మండలం, పోలేపల్లి గ్రామానికి చెందిన పానుగంటి శ్రీరాములు అనే వ్యక్తితో, 2017 లో వివాహం కాగా, గత కొద్ది రోజులుగా అదనపు కట్నం కావాలని అత్తింటి వారు వేధిస్తున్నారని, బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.


# ఈనెల 13న జరిగే ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి

## - డివి చిన్న మాదిగ



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో మంద కృష్ణ మాదిగ డిల్లీలో ఏబిసిడీ వర్గీకరణ సాధించి హైదరాబాదు కి వస్తున్నా తరుణం లో స్వాగతం పలుకడానికి మాదిగ సోదరులు వేలాది సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలీజేయాలని ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నాయకులు.30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంలో భాగంగా ఆగస్టు 1 వ తేదిన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును మంద కృష్ణ మాదిగ డిల్లీకి వెళ్లి వర్గీకరణ సాధించిన నేపథ్యంలో ఈ నెల 13 న వస్తున్నా తిరిగి హైదరబాద్ కి వస్తున్న నేపథ్యంలో మాదిగ మాదిగ ఉపకులాలు వేలాది సంఖ్యలో హాజరై మంద కృష్ణ మాదిగ కు అభినందనలు అదేవిధంగా సాధించుకున్న ఏబిసిడి వర్గీకరణ ను కాపాడుకోవాలంటే వర్గీకరణ వ్యతిరేకులకు ఒక గుణపాఠంగా ర్యాలీ ఉండాలని తెలియజేయాలి అని ఇంచార్జ్ చిన్న వెంకటేష్, అధికార ప్రతినిధి సిలివేరు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రసమల్ల యాదగిరి, బూరు రవి, ఎం జె ఎఫ్ డప్పు రామస్వామి, తిరుపతి, యక్కన్న, కృష్ణ ఏరోల్ల, అబ్రహం, సలోమి పద్మ అరుణ శ్రావణి కళ్యాణ్ కార్యక్రమంలో తదితరులు పాల్గొని ఈనెల 13న ర్యాలీని విజయవంతం చేయాలని అని పిలుపునిచ్చారు.

# అన్నమయ్యపురంలో వీనుల విందుగా వైష్ణవి సంకీర్తనార్చన



**మాదాపూర్, ఆగస్ట్10, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** పద్మశ్రీ డా.శోభారాజు అధ్వర్యంలో అన్నమయ్యపురంలో ఈ శనివారం "శ్రీ వైష్ణవి గోపరాజు" అన్నమ స్వరార్చనతో శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి భక్తితో నివేదించింది. "దేవ దేవం భజే, రామ చంద్రుడితడు, తలచినవన్నియు, తిరో తిరో, రాజీవ నేత్రాయ, నారాయణతే నమో, గోవిందాశ్రిత గోకుల, నగవులు నిజమని, ఎంత మాత్రమున, శరణు శరణు" అనే సంకీర్తనలకు అన్నమ స్వరార్చన చేసింది. ఈ కార్యక్రమానికి కీబోర్డు – గురు ప్రసాద్, మృదంగం – రామకృష్ణ వాయిద్య సహకారం అందించారు. తదనంతరం, శోభారాజు అన్నమయ్య సంకీర్తనకు విశ్లేషణ చేసారు. చివరిగా శోభారాజు చే కళాకారులందరికి సంస్థ జ్ఞాపికను బహుకరించారు. శ్రీ అన్నమాచార్య సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మంగళహారతి ప్రసాద వితరణతో అన్నమ స్వరార్చన ముగిసింది.

# ఆమ్ రో కేఫ్ ప్రారంభోత్సవం



**కొండాపూర్, ఆగస్ట్,10, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని వైట్ ఫీల్డ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్ ర్రో కేఫ్ ను మాజీ కార్పొరేటర్ రవి ముదిరాజు తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రఘునాథ్ యాదవ్, గణపతి ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెూప్ ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం

## - పారిశుద్ధ్యం కార్మికులకు చీరలు, బట్టల పంపిణీ, కేక్ కటింగ్



**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 10, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** సమాజంకు తోచినంత సేవ చేయాలనే అలోచనతో 2016 హెూప్ ఫౌండేషన్ పేరుతో సేవా సంస్థను ఏర్పాటు చేసినట్లు హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. హెూప్ ఫౌండేషన్ 9 వార్షికోత్సవం వేడుకులను మాదాపూర్ వార్డు కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల మధ్య కేక్ కట్ చేయడంతో పాటు కార్మికులకు చీరలు , బట్టలను అందచేయడం జరిగింది. ఈ మేరకు కొండ విజయ్ మాట్లాడుతూ సేవ చేయాలనే అలోచనతో 2016 సంవత్సరంలో ఏర్పాటు చేసినట్లు, నిరంతరం సేవ చేసేతున్నట్లు తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా క్రీడాకారులకు, పేద విద్యార్థులకు, వైద్య సమస్యలు ఉన్న పేద వారికి సహాయం చేసేతున్నట్లు తెలిపారు. విద్యల్లో రాణిస్తున్న విద్యార్థులకు, పేద కుటుంబాలకు కుట్టు మిషన్ల తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కొండ విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్యం కార్మికులతో పాటు లయన్స్ , హెూప్ సభ్యులు బసిరెడ్డి మధుసూధన్ రెడ్డి, బర్క మల్లేశ్ యాదవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు శ్రీనివాస్ రెడ్డిని, రాంపురం బోయ రవిని పరామర్శించిన.. ఐపీసీసీ స్టేట్ కోఆర్డినేటర్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి



**పెబ్బేరు, అగస్టు10 (తెలంగాణ కిరణం విలేకరి):** పెబ్బేరు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గత ఐదు రోజుల క్రితం ఆపరేషన్ చేయించుకున్న సంగతి తెలుసుకున్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు వారి నివాసానికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. రాంపురం గ్రామానికి చెందిన బోయ రవి, అనారోగ్య రీత్యా బాధపడుతున్న సంగతి తెలుసుకున్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, వారి నివాసం కి వెళ్లి వారికి మన ధైర్యం కల్పించడం జరిగింది. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అధైర్య పడాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, రాంపురం సహదేవుడు, జనుంపల్లి మహేశ్వర్ రెడ్డి, తోమలపల్లి కృపాకర్ రెడ్డి, బున్యదిపురం నరేందర్ ,రాంపురం ఈశ్వర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దివాకర్ యాదవ్, సోషల్ మీడియా పాతపల్లి చంద్రశేఖర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పి.అనిల్, నరేష్, పురుషోత్తం, తాజా మాజీ సర్పంచ్ ఆశన్న ,రంజిత్, సత్యనారాయణ రాజ్ నాయక్, కృష్ణయ్య, గట్టన్న, తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన వారు ఓటర్ గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకోండి



**పెబ్బేరు, అగస్టు 10, (తెలంగాణ కిరణం విలేకరి):** పెబ్బేరు మండలంలోని సూగూరు, కొత్త సూగూరు గ్రామాలలో 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు కొత్త ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని కొత్త సూగూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ జూదం వెంకటేష్, తెలియ చేశారు. అదేవిధంగా ఓటరు కార్డు ఉన్న వారు మార్పు చేర్పులు చేసుకోవటానికి తెలంగాణ ఈసీ సవరణ అవకాశం కల్పించిందని మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చు లేదా గ్రామ బూత్ లేవాలు ఆఫీసర్ గారికి వయసు దృవీకరణ ఫార్మ్ ను ఇచ్చి చేయించుకోగలరని తెలియ చేశారు.

# ఈ నెల 13న తైలాభిషేక పండుగ




**జోగులాంబ గద్వాల, ఆగస్టు 10, (తెలంగాణ కిరణం) :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జె.జె.ఆర్. ఫంక్షన్ హాలు ఎనుగొండ నందు మరనాత దైవ సన్నిధి తైలాభిషేక పండుగను నిర్వహిస్తున్నట్లు బ్రదర్ హనోక్ రాజ్, అద్భుత షూనేమీ రాజ్ లు తెలిపారు. ఈ నెల 13వ తేదీ సాయంత్రం 6గంటలకు నిర్వహించే తైలాభిషేక పండుగకు ముఖ్య ప్రసంగికులుగా రెవరెండ్ బి. అద్భుత కుమార్, మణి కుమారి, రెవరెండ్ డాక్టర్ ఎస్.యేసు రాజు, ఎస్.శాంతి హాజరు కానున్నారని తెలిపారు. కావున ఈ తైలాభిషేక పండుగకు కావున తైలాభిషేక పండగకు అనేక మంది ప్రజలు పాల్గొని దేవుని ఆశీర్వాదాలు పొందాలని హనోక్ రాజ్ అద్భుత షూనేమి రాజ్ లు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# ఓబిసి మోర్చా మండల కార్యదర్శిగా వడ్లూరి రాజేందర్



**రామడుగు** రామడుగు మండల కేంద్రానికి చెందిన వడ్లూరి రాజేందర్ ని బిజెపి ఓబీసీ మోర్చా రామడుగు మండల కార్యదర్శిగా నియమించి ఓబీసీ మోర్చ అధ్యక్షుడు బొమ్మ కంటి భాస్కర్ నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. అనంతరం వడ్లూరి రాజేందర్ చారి మాట్లాడుతూ నా నియమానికి సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్ రామడుగు మండల శాఖ అధ్యక్షుడు ఒంటెల కర్ణాకర్ రెడ్డి ఓబీసీ మోర్చా మండల శాఖ అధ్యక్షుడు బొమ్మ కంటి భాస్కరాచారి సీనియర్ నాయకుడు అంజిబాబు వీరందరికీ వడ్లూరి రాజేందర్ చారీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల మృతిపై స్పందించిన అధికారులు

**జగిత్యాల** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో 15 రోజుల్లో ఇద్దరు విద్యార్థులు మృతి, నలుగురు విద్యార్థులు అస్వస్థతకు కావడంపై అధికారులు స్పందించారు. గురుకులం ఆవరణలోని పాత భవనాలు చెత్తాచెదారాన్ని తొలగించే పనులకు శ్రీకారం చుట్టారు. గురుకుల పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం, పాత భవనాలు, అస్తవ్యస్తంగా మారిన పరిసరాలతో పాము కాటుతోనే ఇద్దరు విద్యార్థులు మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. నిన్న ఒక విద్యార్థి మృతి చెందగా మరో ఇద్దరు విద్యార్థులు అస్వస్థకు గురికావడంతో భయాందోళనకు గురైన పేరెంట్స్ తమ పిల్లలను స్వగ్రాములకు తీసుకెళ్లారు. దీంతో హాస్టల్ మొత్తం ఖాళీ అయింది. ప్రస్తుతం పిల్లలు లేని గురుకులంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే పనులు చేపట్టారు అధికారులు. పాత భవనాలను కూల్చివేసుండగా ఓ పాము బుస్సులు కొడుతూ బయటికి రావడంతో చంపేశారు. గురుకులం ఆవరణ మొత్తం క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చుతామని అధికారులు ప్రకటించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- స్వచ్ఛత పరిశుభ్రత పాటించాలి
- తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ఆకస్మిక తనిఖీలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**వేములవాడ, ఆగస్టు 10, (తెలంగాణ కిరణం విలేకరి):** విద్యార్థులకు నిత్యం నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. వేములవాడ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ను ప్రభుత్వ విప్, కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యాలయం లో వసతులు, పాఠ్యాంశాల బోధన పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాలకు వినియోగించే కూరగాయలు, వస్తువులను, సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. విద్యాలయంలో స్వచ్ఛత.. పరిశుభ్రత పాటించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.

# ఘనంగా.. జర్నలిస్ట్ ఎల్లంపల్లి జన్మదిన వేడుకలు

- కుత్బుల్లాపూర్ ప్రజాజ్యోతి కార్యాలయంలో వేడుకలు
- ప్రత్యేక అతిధిగా హాజరైన ఓయూ జేఏసీ జాక్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు "దరువు అంజన్న"
- కేక్ కట్ చేసి, షాలువాలతో సత్కరించి తమ ప్రేమను చాటుకున్న స్థానిక జర్నలిస్టులు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని ప్రజాజ్యోతి కార్యాలయం లో సీనియర్ క్రైం జర్నలిస్ట్ ఎల్లంపల్లి నర్సింలు, నవతేజ్ టీవీ మాధ్యమంగా ప్రజల సమస్యలు ప్రభుత్వానికి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా తన శాయ శక్తులా కృషి చేస్తున్న తన సేవలను గుర్తు చేస్తూ స్థానిక విలేకరులు ఘనంగా ఆయన పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజేఏసీ జాక్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దరువు అంజన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత పది సంవత్సరులుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో సేవలందిస్తూ ఫీల్డ్ లో తనదైన మార్క్ ను చాటుకున్న సీనియర్ జర్నలిస్ట్ 'ఎల్లంపల్లి నర్సింలు' సేవలను అభినందించిన వారు షాలువాలు గప్పి తమ ప్రేమను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డప్పు రామస్వామి, జుట్టు సాయిలు, వాసాల బాలరాజు, తొండ వెంకట్, లింగం శ్రీకాంత్, జెల్ల శివ, ఆనంద్ రాగాల, ఆకుల రమేష్, సాయిరాజు నాగుల, వాసాల సాయి తేజ, మిత్రులు లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

# తన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితుడు ఆందోళన

- అర్ధరాత్రి పంట పొలం నాశనం చేసి, దారి వేసుకున్నారని ఆరోపణ
- న్యాయం జరిపించాలంటూ అధికారులకు విన్నపం



**హుజురాబాద్, ఆగస్టు 10 (తెలంగాణ కిరణం విలేఖరి) :** హుజురాబాద్ లోని, వరంగల్ రోడ్ హెచ్ పీ పెట్రోల్ పంపు ఎదురుగా గల పొంద్రాల నాగరాజు, సర్వే నెంబర్ 2420 లోగల 21 గుంటల వ్యవసాయ భూమి ఉండగా, అందులో మూడు గంటల భూమిని బిఎస్సార్ గార్డెన్ వారు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. హుజురాబాద్ లో నివాసం ఉంటున్న నాగరాజు తన భూమిని గతంలో కూడా ఇదే విధంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే, కోర్టును ఆశ్రయించానని, కోర్టు తీర్పు కూడా తనకే సానుకూలంగా ఉందని నాగరాజు చెప్పుకొచ్చారు. దీంతోపాటు, గత 15 రోజుల క్రితం హుజురాబాద్ ఆర్డిఓ, ఎంఆర్ఓ లతో సర్వే జరిపించి, కబ్జాకు ప్రయత్నించిన భూమి తనకే చెందుతుందని వారు కూడా దగ్గరుండి హద్దులు చూపించి వెళ్లారని అన్నారు. అనంతరం, తమకు సంబంధించిన భూమిలో నాటు కూడా వేశామని అన్నారు. శుక్రవారం రోజున అర్ధరాత్రి ఎవరు లేని సమయంలో, తాము వేసిన పంట పొలం నాశనం చేస్తూ, తిరిగి ఫంక్షన్ హాల్ కు టిప్పర్లతో మట్టి పోయించారని ఆవేదన వ్యక్తం చేశాడు. బిఎస్ఆర్ గార్డెన్ వారికి ఎలాంటి ఆధారాలు లేకున్నా, తమ భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిఎస్ఆర్ గార్డెన్ కి వెళ్లేందుకు దారి లేకపోతే, దారి కోసం తమ భూమిలోని కొంత భాగాన్ని విక్రయించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని చెప్పినప్పటికీ, వినడం లేదని అన్నారు. తన భూమిని కబ్జాకు ప్రయత్నించడంతో పాటు, పంట పొలాన్ని నాశనం చేసినందున, శనివారం రోజున, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో బిఎస్ఆర్ గార్డెన్ వారి పై కూడా ఫిర్యాదు చేశానని అన్నారు. సంబంధిత అధికారులు పూర్తిస్థాయి చొరవ చూపి తనకు న్యాయం జరిగేలా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బిసి రిజర్వేషన్ల సాధనకు అన్ని జెండాలు ఏకం కావాలి

- ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్
- బిసి లు రైతు తరహా ఉద్యమ చేయాలి
- ఇందిరాపార్క్ దీక్షలో నినదించిన నాయకులు

**హైదరాబాద్, ఆగస్టు 10, (తెలంగాణ కిరణం విలేకరి):** గడిచిన ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజ్వేషన్లను సాధించడం కోసం వివిధ పార్టీల్లోని బి.సి లు జెండాలను పక్కకు పెట్టి ఐక్యంగా ఉద్యమించాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బి.సి ప్రజా కుల సంఘాల ఆధ్వర్యంలో బి.సి జనసభ అధ్యక్షులు రాజారాం అధ్యక్షతన జరిగిన సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు సాధన కోసం బి.సి. సత్యాగ్రహ దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడిచిన 75 ఏండ్లుగా దోపిడీకి గురైన బి.సి లు సామాజిక, ఆర్థిక, రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాజకీయ అవకాశాలు తప్పనిసరి అని, గ్రామ స్థాయిలో రాజకీయ రంగ ప్రవేశం చేయడం ద్వారా చట్టసభల్లో కూడా బి.సి వాటా సాధించగలమని అన్నారు. చట్టాలు చేసే చట్టసభల్లో బి.సి లకు వాటా లేనంతకాలం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజక్క మాట్లాడుతూ ఎన్నో త్యాగపూరిత ఉద్యమాలు చేసిన చరిత్ర కలిగిన తెలంగాణలో బి.సి హక్కుల సాధన కోసం గ్రామ స్థాయి ఉద్యమాలు చేయాలని అన్నారు. మహిళా బిల్లులో బి.సి వాటా కోసం సగ భాగమైన మహిళలు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటా కోసం గల్లిలో, చట్టసభల్లో వాటా కోసం డిల్లీలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘాల కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ మాట్లాడుతూ బి.సి లకు రాజకీయ అవకాశాలు లేకపోవడం వల్ల అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని అన్నారు. పల్లె నుండి పార్లమెంటు వరకు అన్ని స్థాయిల్లో బి.సి లకు రాజకీయ అవకాశాలు దక్కడం కోసం పల్లె నుండి డిల్లి దాక దేశవ్యాప్త ఉద్యమం చేయాలని అన్నారు. ఇబిసి రిజర్వేషన్ల వల్ల బి.సి లకు తీవ్ర నష్టం జరుగుతుందని, సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బి.సి లకు వాటా దక్కాలంటే రాజకీయ అధికారం తప్పనిసరని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, విశ్రాంత ఐఎఎస్ అధికారి చిరంజీవులు, బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సిద్దేశర్లు, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ రాష్ట్ర నాయకులు ఏటిగడ్డ అరుణ, అశోక్ పోశం, చాపర్తి కుమార్ గాడ్గే, బి.సి కమీషన్ మాజీ సభ్యులు గౌరీ శంకర్, వివిధ సంఘాల నాయకులు కె వి గౌడ్, పిడికిలి రాజు, కృష్ణ, పులి రంజిత్ గౌడ్, డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, దాసోజు లలిత, నితిన్, వీరాస్వామి, బుద్దే వెంకన్న, అశోక్ యాదవ్, చెన్న మధు, కుసుమ లక్ష్మినారాయణ, నయీం, ప్రణయ్ గౌడ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడారు.




# గోశాలలో.. కోడెలకు సకల "వసతులు"

- అధునాతన పద్ధతుల్లో షెడ్లు నిర్మాణం, జీవాలకు మేలైన దాణా, పచ్చగడ్డి
- శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ గోశాలల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వేములవాడ, ఆగస్టు 10, (తెలంగాణ కిరణం విలేకరి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ గోశాలలో సకల వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి చెందిన తిప్పాపూర్ లోని గోశాలలో ఆలయ నిధులు 61 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి, ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం అదే ఆవరణలో రూ. 66 లక్షలతో నిర్మించిన మూడు షెడ్లను ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా వేములవాడ జాతర గ్రౌండ్ వద్ద ఉన్న ఆలయ గోశాలలో 50 లక్షల అంచనాలతో రెండు షెడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.వన మహోత్సవంలో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి చెరువు ప్రాంగణంలో కదంబ మొక్కలు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఆలయ ఈఓ కలిసి నాటారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. వేములవాడ రాజన్న ఆలయంలో ఆ స్వామి వారికి కోడే మొక్కు చెల్లించడం అత్యంత ప్రీతి పాత్రమైనదని వివరించారు. చాలామంది భక్తులు స్వామివారిని దర్శించుకుని కోరిన కోరికలను తీర్చు తండ్రి అని ఎంతో ఇష్టంగా స్వామి వారికి కోడే మొక్కులను చెల్లించు కుంటారని, గోవులకు కోసం అధునాతన పద్ధతులలో మరిన్ని నూతన షెడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. సీఎం, దేవాదాయ శాఖ మంత్రి సూచనలతో కలెక్టర్ తో కమిటీ వేసి భక్తులు చెల్లించిన కోడలను పేద రైతులకు అందించామని గుర్తు చేశారు. కోడెలకు అధునాతన వైద్యం అందిస్తూ, నాణ్యమైన దాణా, పచ్చి గడ్డి అందించేలా చర్యలు చేపడుతున్నా మని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా ఆలయ సువిశాల ప్రాంగణంలో మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. దేవాలయానికి అనుబంధమైన చెట్లను ఎంపిక చేసుకొని వాటిని నాటడం జరుగుతుందని వివరించారు. రాజన్న ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని, దానికి నిదర్శనమే మొన్నటి బడ్జెట్లో 50 కోట్ల నిధులను కేటాయించామని తెలిపారు త్వరలో శృంగేరి పీఠానికి వెళ్లి వారి అనుమతితో ఆలయ విస్తరణ చేపడతామని పేర్కొన్నారు.



# స్వాతంత్ర సమరయోధులు పడిన బాధలు, కష్టాలు, ఎదురుదెబ్బలు మాటల్లో చెప్పలేం...

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**జమ్మికుంట, ఆగస్టు 10 (తెలంగాణ కిరణం విలేఖరి) :** దేశ స్వాతంత్రం కోసం నిస్వార్థంగా తమ జీవితాలను త్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఫ్రీడమ్ ఫైటర్స్ అని, స్వాతంత్ర ఉద్యమానికి మూల స్తంభాలుగా నిలిచిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను గౌరవించుకొని, స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా, స్థానిక బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో, శనివారం రోజున, జమ్మికుంట పట్టణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా, దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన దీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేసి, దేశం కోసం వారూ చేసిన సేవ, త్యాగాలను స్మరించుకొని, గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం స్వాతంత్ర సమరయోధులు పడిన బాధలు, కష్టాలు, ఎదురుదెబ్బలు మాటల్లో చెప్పలేమన్నారు. ఆగస్టు 15, 1947 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎందరో త్యాగధనుల కృషి ఫలితమేనన్నారు. బ్రిటిష్ పాలన నుండి భారతదేశాన్ని విడిపించడానికి దేశంలోని స్వాతంత్ర సమరయోధులు ఎంతో శ్రమించి, పోరాడారని, చివరికి తమ ప్రాణాలను కూడా అర్పించారన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర సమరయోధులు దేశ ప్రజల స్వేచ్ఛను కాపాడడానికి ఏలాంటి శిక్షణ లేనప్పటికీ, యుద్ధానికి కూడా వెళ్లి దేశ భవిష్యత్తు తరాల కోసం ఆలోచన చేశారని, వారి త్యాగాల పునాదుల మీదనే భారతదేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను, భావితరాలు ప్రతి ఒక్కరూ గౌరవించుకుని, స్మరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎర్రబెల్లి సంపత్ రావు, మాడ గౌతమ్ రెడ్డి, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, కోరే రవీందర్, పల్లపు రవి, దొంతుల రాజకుమార్, ఠాగూర్ రాజేష్, కైలాష్ కోటి, గణేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటికల స్వరూప, కొలకాని రాజు, తూడి రవిచంద్ర రెడ్డి, ఎదలపురం అశోక్, గండికోట సమ్మయ్య, మోడెం రాజు, ఠాగూర్ రాకేష్, బల్సుకురి రాజేష్, గిరివేని విజేందర్, మల్లాడి సమ్మిరెడ్డి, బచ్చు శివకుమార్, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నీరుపా రాణి, బూరుగుపల్లి రామ్, యంసాని శశిధర్, మర్రి రవీందర్, ఊడుగుల మహేందర్, పొనగంటి రవికుమార్, ముకుందం సుధాకర్, రాపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, కన్నెబోయిన బద్రి, కుంభాల వెంకట్రాజ్యం, నాగపురి విజయ్, యాంసాని సమ్మయ్య, గుర్రం పరశురాం, మంతిని అశోక్, తాళ్లపల్లి తిరుపతి, ఎ. సుజన శ్రీ, రాపర్తి అఖిల్, కేశ స్వరూప, ఎ రామస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంపీ ఈటల రాజేందర్ నీ మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్,ఆగస్టు10, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బిజెపినాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆహ్వానం మేరకు న్యూ ఎల్బీనగర్ లోని వారి నివాసానికి ఎంపీ ఈటల రాజేందర్ విచ్చేయడం జరిగింది. కాసేపు వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి ఆదిత్యాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్, కార్యదర్శి భరత్ సింహారెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ , డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత , పత్తి సతీష్ , పులి బలరాం , సింగారం మల్లేష్ ,భరత్ నవీన్ శ్రీనివాస్ రెడ్డి దుబాయ్ వెంకటేష్ యాదిరెడ్డి రామాచారి వాసు హేమంత్ రెడ్డి సాయి రెడ్డి లక్ష్మణ్ గౌడ్ సుమన్ అనిల్ రామారావు మహేష్ కార్తీక్, వారి కుటుంబ సభ్యులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై వారి ఆదిత్యాన్ని స్వీకరించడం జరిగింది.



# 15 నుంచి ఫ్రీ బస్సు సర్వీసులు

**విజయవాడ :** ఏపీఎస్ఆర్టీసీలో ఉద్యోగుల సమస్యల్ని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కొత్తగా 1400 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామని, ప్రయాణీకులకు భద్రత, సుఖప్రయాణం ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం ప్రారంభించనున్న నేపథ్యంలో విజయవాడలో ఆర్టీసీ బస్ భవన్‌లో అధికారులు, కార్మిక సంఘాలతో సమీక్ష నిర్వహించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత నిలిచిపోయిన కారుణ్య నియామకాలపై అధికారులతో చర్చించినట్టు చెప్పారు. ఏపీఎస్ ఆర్టీసీ చిన్న గ్రామాల నుంచి పట్టణాల వరకు అన్ని వర్గాల ప్రజలతో అనుసంధానమై ఉందని, సంస్థను బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు మంత్రివ రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. కార్మికులకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం చేస్తామని చెప్పారు. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో బోర్డర్ చెక్ పోస్ట్‌లను మూసేయడం వల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతోందని, గతంలో కేంద్రం ఆదేశాలతో బోర్డర్ చెక్ పోస్టులు మూసేశామని, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏర్పాటు చేసి అక్రమ రవాణాపై నిఘా ఉంచుతామని చెప్పారు. గత ఐదేళ్లలో ఖనిజాలు, రేషన్ బియ్యం, జంతువులు అక్రమంగా రవాణా చేశారని ఇకపై అటువంటివి జరగడానికి వీల్లేదని రవాణా శాఖ సిబ్బందికి స్పష్టం చేశారు. గతంలో జరిగిన అక్రమాలు ఇకపై జరగడానికి వీల్లేదని సూచించారు. తప్పులు సరిదిద్దుకుని ముందుకు సాగాలన్నారు. గత ప్రభుత్వంలో ఆరేడు నెలలుగా ఆర్‌సి కార్డులు కూడా జారీ చేయలేదని, హైసెక్యూరిటీ కార్డుల్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రాబోయే రోజుల్లో నాణ్యమైన సేవలు అందిస్తామన్నారు. 19-24 మధ్య ఆర్టీసీ నిర్వీర్యమైపోయిందని, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొస్తామన్నారు. అమరావతి బ్రాండ్ ఏసీ బస్సుల్ని కొనసాగిస్తామని మంత్రి ప్రకటించారు. అమరావతి బ్రాండ్‌తో బస్సుల్ని కొనసాగిస్తామని చెప్పారు. ఆర్టీసీ ప్రాంగణాల్లో శుభ్రతపై చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి సూచించారు. అధికారులపై తాము జులుం ప్రదర్శించమని, కార్మికుల సమస్యలు పట్టించుకోని అధికారుల్ని మార్చినట్టు చెప్పారు. రాష్ట్రంలో ఆర్టీసీ కి 1400 కొత్త బస్సులు కొనుగోలుచేశామని తెలిపారు. విజయవాడ జోన్ 2 కు సంబందించిన 26 స్టార్ లైనర్, సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సులను ప్రారంభించారు. ప్రభుత్వానికి ప్రయాణీకులు కార్మికులు రెండు కళ్ళు లాంటి వారని, కార్మికుల, ప్రయాణీకుల క్షేమం తమకు ముఖ్యమన్నారు. గత ప్రభుత్వం గత ఐదేళ్ళలో ఆర్టీసీకి ఒక్క బస్సు ను కూడా కొనుగోలు చేయలేదన్నారు. ప్రయాణీకుల భద్రతకు, సుఖవంతమైన ప్రయాణానికి ప్రాధాన్యత ఇచ్చి కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. సిబ్బంది కూడా ప్రయాణీకులు అధికంగా ప్రయాణించి ఆక్యుపెన్సీ రేషియో పెరిగేలా పనిచేయాలన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తోందని, ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మంది పేదలకు పెన్షన్లను ఒకటవతేదీనే వారి ఇంటివద్దకు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా 16 వేలకు పైగా పోస్టులతో డీఎస్సీ ప్రకటించడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీ నుండి రాష్ట్రంలో మొదటిదశలో అన్నా క్యాంటిన్లు ప్రారంబిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని అస్సలు పట్టించుకోలేదన్నారు. తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఆర్టీసీ కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించదగిన వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామన్నారు.

# పీపీపీ మోడల్‌లో టోల్ గేట్స్....

**కర్నూలు :** రాష్ట్ర రహదారులపైన టోల్‌గేట్లు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం ఇక నుంచి పీపీపీ మోడల్‌లో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రజలపై భారాలు పడతాయని చర్చ జరుగుతోంది. అందులో భాగంగానే ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో రోడ్ల నిర్మాణంపై చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చర్చానీయాంశంగా మారింది. రాష్ట్ర రహదారులను కూడా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) మోడల్‌లో చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రిత్వ శాఖను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ఇప్పటి వరకు జాతీయ రహదారులకే పరిమితం అయిన టోల్ టాక్స్, ఇప్పుడు రాష్ట్ర రహదారులకు కూడా వర్తిస్తుందని చర్చ జరుగుతోంది. ఇప్పటికే రోడ్డు ట్యాక్స్ పెరిగి, భరించలేని విధంగా ఉన్న నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్ర రాహదారులపై టోల్‌గేట్లు పెట్టి టోల్ ట్యాక్స్ వసూలు చేస్తే అదనపు భారమే అవుతుంది. దీనివల్ల ప్రజలపై భారాలు పడతాయని ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో 8,500 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు, 12,653 కిలో మీటర్ల మేర రాష్ట్ర రహదారులు, 32,725 కిలో మీటర్ల మేర జిల్లా రహదారులు ఉన్నాయి. ఇప్పటికే 8,500 కిలో మీట్లర జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రయాణికులకు, వాహన యజమానులకు టోల్ ఛార్జీల భారం పడుతోంది. ఇప్పుడు 12,653 కిలో మీటర్ల మేర ఉన్న రాష్ట్ర రహదారులను పీపీపీ పద్ధతిలో చేపట్టి టోల్ వసూలు చేస్తే ప్రజలపై భారం అధికమవుతుంది. అయితే 12,653 కిలో మీటర్ల రాష్ట్ర రహదారులు కూడా పీపీపీ పద్ధతిలో చేపట్టి టోల్ వసూలు చేసేందుకు గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు 2016లోనే నిర్ణయం తీసుకున్నారు. అప్పుడు రాష్ట్రంలో 31 రోడ్లను పీపీపీ పద్ధతిలో చేపట్టాలని కూడా ప్రభుత్వం నిర్ణయించేసింది. కానీ అప్పటికే కరెంటు ఛార్జీలు పెంపు, రాష్ట్రంలో ప్రత్యేక హోదా ఉద్యమంతో అదికాస్తా మధ్యలోనే ఆగిపోయింది. అయితే 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఓటమి చెంది, వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అది ఆగిపోయింది. మళ్లీ ఇప్పుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు నాటి నిర్ణయాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. గతంలో గుర్తించిన 31 రోడ్లలో 14 రోడ్లను 1,000 కిలో మీటర్ల పరిధిలో యుద్ధ ప్రాతిపదికన పీపీపీ మోడల్‌లో చేపట్టేందుకు కార్యచరణను రూపొందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఇప్పటికే రోడ్డు ట్యాక్స్ పెరిగడం వల్ల కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని, ఈ నేపథ్యంలో రాష్ట్ర రహదారులకు కూడా టోల్ ట్యాక్స్ వసూలు చేయడం దారుణమని ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని, లేకపోతే మిగతా ట్యాక్స్‌లన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రహదారులపై టోల్ ఛార్జీలు వసూలు చేయాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ.శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. రోడ్లను అభివృద్ధి చేయడం, వాటిని సక్రమంగా నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. ఇప్పటికే వాహనదారులకు లైఫ్ ట్యాక్స్, రోడ్ ట్యాక్స్, డీజిల్, పెట్రోల్‌పై సెస్‌లు వేయడంతో భారం పెరుగుతోందని అన్నారు. ఈ ప్రతిపాదన రాష్ట్ర రవాణ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తుందని, రాష్ట్ర ప్రజలపై అదనపు భారం పడకుండా రాష్ట్ర రహదారులపై టోల్ ట్యాక్స్ ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు.

# ఏడు రాష్ట్రాల్లో కొత్త రైల్వే లైన్

**న్యూఢిల్లీ :** తెలుగు రాష్ట్రాలకు కేంద్రం మరో గుడ్ న్యూస్ చెప్పింది. కొత్తగా రైల్వే లైన్ల నిర్మాణానికి ఓకే చెప్పింది మొత్తం పాతిక వేల కోట్ల అంచనాలతో ఏపీ, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, బిహార్‌లో కొత్త రైల్వే లైన్‌లు నిర్మించనున్నారు. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రైల్వే లాన్‌లలో ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు ఒక కొత్త రైల్వే లైన్ నిర్మించనున్నారు. దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈశాన్య, తూర్పు రాష్ట్రాలతో కనెక్టవిటీ పెరుగుతుందని అంటున్నారు. అంతే కాకుండా ఒడిశా నుంచి బొగ్గు, ఇనుప ఖనిజ సరఫరా కూడా చాలా సులభతరమవుతుందని అంచనా వేస్తున్నారు. మొత్త 4,109 కోట్లతో రెండు వేల కిలోమీటర్లకుపైగా ఈ కొత్త లైన్‌ను నిర్మించనున్నారు. దీంతోపాటు కేంద్రం మరో ఏడు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఆమోదించింది.

రూ.24,657 కోట్ల ఖర్చుతో ఏడు రాష్ట్రాల అనుసంధానం మరింత ఈజీ అవుతుంది. 900 కిలోమీటర్లు, 54 స్టేషన్లు,14 జిల్లాలను టచ్ చేస్తూ ఈ లైన్‌లు ఏర్పాటు చేస్తారు. వీటిని ఐదేళ్లలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నారు. గిరిజన ప్రాంతాలను ఇతర ప్రాంతాలతో అనుసంధానించేలా ఈ లైన్‌లు ప్లాన్ చేశామని రైల్వే మంత్రి వైష్ణవ్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల వర్గీకరణపై కూడా కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగం సూచినట్టుగానే ఈ తీర్పును అమలు పరిచేలా చూడాలని భావిస్తోంది. ఎస్సీ, ఎస్టీల్లో వర్గీకరణలో క్రీమిలేయర్‌ను అమలు చేయకూడదని నిర్ణయించినట్టు తెలుస్తోంది. కొందు బీజేపీ ఎంపీలు ఈ వర్గీకరణపై ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు నేతలు చెప్పారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గ్రామాల్లో రెండు కోట్ల ఇళ్లు, పట్టణాల్లో కోటి ఇళ్లు నిర్మాణానికి ఓకే చెప్పింది. గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానిటి మూడు లక్షలు, పట్టణాల్లో మూడు లక్షలు ఇవ్వనుంది. హార్టీ కల్చర్ ను ప్రోత్సహించేందుకు క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్ ను తీసుకొస్తోంది. దీని కోసం 1766 కోట్లు ఖర్చుపెట్టనుంది.

# అధికారుల నిర్వాకం

## - ప్రజా ధనం దుర్వినియోగం

**విజయవాడ :** ప్రతి 5 ఏళ్లకు ఒకసారి ప్రజ ప్రభుత్వాలు ఏర్పాటవుతుంటాయి. అయితే ఆ ప్రభుత్వాలను నడిపించే అధికర వ్యవస్థ మాత్రం మారదు. రిటైర్మెంట్ వరకు ప్రభుత్వ శాఖల్లోనే కొనసాగుతుంటారు. ఈ క్రమంలో ప్రభుత్వ శాఖల్ని నడిపించే అధికారులు మాత్రం మారుతుంటారు. ఓ అధికారి ఆలోచనల్ని కొనసాగించడానికి మరో అధికారి సుముఖత చూపించక పోవడం వల్ల కోట్లాది రుపాయల ప్రజా ధనం దుర్వినియోగం అవుతోంది. తాజాగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో జరిగిన మార్కఫ్ ఉదంతమే ఇందుకు ఉదాహరణగా నిలుస్తుంది. మార్కెటింగ్ శాఖాధిపతిగా ప్రస్తుత సిఎంఓ కార్యదర్శి ప్రద్యుమ్న ఉన్న సమయంలో మార్కఫ్ పేరుతో ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని ఏర్పాటు చేవారు. వ్యవసాయ మద్దతు ధరలకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులను సేకరించి వాటిని నామమాత్రపు మార్జిన్లతో విక్రయించే యోచనతో దీనిని ఏర్పాటు చేశారు. 2021లో మొదలైన ఆలోచన 2022నాటికి కార్యరూపం దాల్చింది. 2022 డిసెంబర్‌లో ప్రద్యుమ్నకు బదిలీ కావడంతో మార్కఫ్ అటకెక్కింది. ఆయన తర్వాత బాధ్యతలు చేపట్టిన ఐఎఫ్ఎస్ అధికారి రాహుల్ పాండే దాని మీద ఆసక్తి చూపించలేదు. అనవసరమైన వ్యవహారంగా భావించారు. అప్పటికే దాని మీద పెట్టిన కోట్లాది రుపాయలు వృధా అయ్యాయి. కోట్లాది రుపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్యాకింగ్ యూనిట్లు, గోడౌన్లు నిరుపయోగంగా మారాయి. లాభసాటి వ్యాపారం కోసం ప్రారంభించిన సంస్థ అధికారుల ఈగో సమస్యలతో అర్థాంతరంగా అటకెక్కింది. మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించని సమయంలో మార్క్ ఫెడ్ ద్వారా కనీస గిట్టుబాటు ధరలకు మినుములు, కందులు, ధాన్యం, బెల్లం వంటి ఉత్పత్తులను కొనుగోలు చేసి వాటిని ప్యాక్ చేసి రిటైల్ విక్రయాలు చేపట్టాలనేది ఆలోచనతో దీనిని ఏర్పాటు చేశారు. రైతుల నుంచి మద్దతు ధరకు ఉత్పత్తులు కొనుగోలు చేయడం ద్వారా వారికి మేలు చేయడంతో పాటు వాటిని నిల్వ చేసి ప్రభుత్వమే మార్కెట్లలో విక్రయించాలనే ఉద్దేశంతో ఈ సంస్థ ఏర్పాటైంది. కోవిడ్ సమయంలో మార్కెట్లో నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెటింగ్, ఆహార ఉత్పత్తుల ధరలు గణనీయంగా పెరిగిపోయిన సమయంలో ప్రభుత్వమే నేరుగా ఆహార ఉత్పత్తులను విక్రయించాలని ప్రణాళికలు రూపొందించారు. ఇందుకోసం గౌడౌన్లు, ప్యాకింగ్ యూనిట్లను ఏర్పాటు చేశారు. దాదాపు ఏడెనిమిది నెలలపాటు సాగిన మార్కఫ్ వ్యాపార లావాదేవీల్లో నెలకు రూ.రెండుకోట్ల రుపాయల టర్నోవర్ జరిగేది. రైతు బజార్లు, టీటీడీ, ఐసిడిఎస్ వంటి సంస్థలకు రాగులు, బియ్యం, బెల్లం,శనగపప్పు, కందులు వంటి వాటిని సరఫరా చేశారు. ఇందుకోసం అయా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. ప్రతి జిల్లాలో విక్రయాల కోసం స్టాక్ పాయింట్లను, గోడౌన్లను ఏర్పాటు చే?శారు. ఇందుకోసం రూ.10కోట్ల రుపాయల ప్రభుత్వం ఖర్చు చేసింది. మార్కఫ్ వ్యవహారంలో కనీసం రెండున్నరేళ్ల పాటు వ్యాపార లావాదేవీలు జరిగితే వ్యాపారం లాభాల బాట పడుతుందని సంస్థను ఏర్పాటు చేసే సమయంలో అంచనా వేశారు. కానీ ఏనిమిది నెలలు కూడా దానిని నడపలేదు. ఈ క్రమంలో ప్రజల డబ్బు వృధా అవుతుందని అధికారులు ఆలోచించలేదు. విజయ బ్రాండ్ తరహాలో బియ్యం, కందిపప్పు, మినుములు, బెల్లం, రాగులు వంటి ఉత్పత్తుల్ని మార్కెట్ ధరలకంటే తక్కువకే విక్రయించే అవకాశం ఉండేది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు బజార్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్టీసీ కాంప్లెక్స్‌లలో రిటైల్ ఔట్‌లెట్లను ఏర్పాటు చేస్తే ప్రజలకు చౌకధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు లభించేవి. ఈ ఆలోచన మంచిదే అయినా ఒకరు ప్రారంభించిన ఆలోచనను మరొకరు కొనసాగించడానికి బ్యూరోక్రసీ ఇష్టపడకపోవడమే అసలు సమస్యగా కనిపిస్తోంది. నాణ్యమైన బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో మార్కఫ్ కార్యక్రమాలు కొనసాగి ఉంటే ప్రజలకు మేలు జరిగి ఉండేది. మార్కఫ్ లావాదేవీలు నడిచిన సమయంలో కందులు కిలో రూ.100కు కొని వాటిని గ్రేడింగ్ చేసి రూ.120కు రైతు బజార్లలో విక్రయించేవారు. టీటీడీకి శనగలు సరఫరా చేసేవారు. ఐసీడీఎస్‌కు రాగులు, రాగిపిండి సరఫరా చేసేవారు. కనీస మద్దతు ధరలకు కొన్న వ్యవసాయ ఉత్పత్తులను నామమాత్రపు మార్జిన్‌కు మార్కెట్లలో విక్రయిస్త ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. దీని ద్వారా కొంతమందికి ఉపాధి లభించేది. 2022లో వ్యవసాయ మంత్రి కన్నబాబుకు స్థాన చలనం కలగడం, మార్కెటింగ్ శాఖ నుంచి ప్రద్యుమ్న మారిపోవడంతో ప్రాధాన్యతలు మారిపోయాయిఏపీ ప్రభుత్వ శాఖల్లో ఇప్పుడు కన్సల్టెన్సీల దందా నడుస్తోంది. ప్రతి శాఖలో కన్సల్టెంట్లు చొరబడటం ఏదో ఒక కొత్త ఆలోచనతో శాఖాధిపతుల్ని ఒప్పించడం అందులో కమిషన్లు కొట్టేయడం పరిపాటిగా మారిందివ్యవసాయ అనుబంధ శాఖలో సేవలు అందించిన ఓ అంతర్జాతీయ కన్సల్టెన్సీకి గత ప్రభుత్వంలో నెలకు రూ.22లక్షల రుపాయలు చెల్లించినట్టు తెలుస్తోంది. సంబంధిత శాఖలో ఉన్న సీనియర్ అధికారులు, జేడీ స్థాయి అధికారులు రిటైర్మెంట్ వయసుకు దగ్గర్లో ఉండటంతో శాఖాధిపతులు ఈ కన్సల్టెంట్ల సేవలకే మొగ్గు చూపుతున్నారు.
ప్రభుత్వ అధికారుల్లో ఆధునికత సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేకపోవడం కూడా దీనికి ఓ కారణంగా కనిపిస్తోంది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో సేకరించిన సమాచారాన్ని తిరిగి కన్సల్టెంట్లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ల రూపంలో కొత్త ఆలోచనలకు వాడుకుంటున్నారు.

వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేసిన కన్సల్టెన్సీ నెలకు రూ.22లక్షలు బిల్లులు చెల్లించి ఆ శాఖకు ఏమి సేవలు అందించింది అనేది మాత్రం ఎవరికి తెలీదు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఈ తరహా తంతు పరిపాటిగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.

# అవయవ దాతలకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**అనంతపురం :** జీవన్మృతుల పార్థివ దేహాలకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అవయవదానంతో పలువురికి జీవదాతలుగా నిలిచిన వారి పార్థివ దేహాలకు గౌరవప్రదమైన వీడ్కోలు తెలపాలని, వారి కుటుంబాలకు రూ.10,000 పారితోషికాన్ని అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను వివరిస్తూ వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి .కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారుఅవయవ దాతల భౌతిక కాయాల అంతిమ సంస్కారాన్ని గౌరవ ప్రదంగా నిర్వహించాలని, అలాగే వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు పారితోషికాన్ని అందజేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఉత్తర్వులు వెలువడేలా చర్యలు తీసుకుంటానని జులై రెండో తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ అవయవ దాన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయా జిల్లాల్లో జిల్లా కలెక్టర్ లేదా ఎస్పీ అంత్య క్రియలకు హాజరయ్యేలా ఆదేశాలిస్తామని మంత్రి సత్యకుమార్ సభావేదిక నుండి ప్రకటించారు. మంత్రి చొరవతో ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అవయవదానంతో పలువురికి జీవన దానం చేసిన జీవదాతల భౌతిక కాయాలకు గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక్కొక్కరికీ రు.10 వేల వంతున పారితోషికాన్ని మంజూరు చేసిందని, దీనితో పాటు అవయవ దాతల కుటుంబ సభ్యుల్ని గౌరవిస్తూ వారిని శాలువా, ప్రశంసాపత్రం, పుష్పగుచ్ఛాలతో సత్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను అనుసరించాలని అధికారులకు సూచించారు. బ్రెయిన్ డెడ్ వ్యక్తి భౌతిక శరీరం నుండి అవయవాలను జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి లేదా సంబంధిత (ప్రైవేటు) ఆస్పత్రి ప్రధానాధికారి ద్వారా సేకరించిన తరువాత సంబంధిత జిల్లా కలెక్టర్ వారి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందచేయాలని సూచించారు. అవయవ సేకరణ అనంతరం భౌతిక కాయాన్ని తగిన సమయంలో సగౌరవంగా అంతిమ సంస్కారాలను నిర్వహించాల్సి వుంటుందన్నారుఅవయవాల సేకరణ తరువాత దాత భౌతిక దేహానికి రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత జిల్లా కలెక్టర్ హాజరు కావాలని, ముందుగా నిర్ణయించిన అధికారిక కార్యక్రమాలతో హాజరు కాలేకపోతే జిల్లా స్థాయి సీనియర్ అధికారిని పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అంతిమ సంస్కార కార్యక్రమానికి హాజరైన అధికారి మరణించిన జీవదాత భౌతిక దేహంపై పుష్పగుచ్ఛాన్ని వుంచి గౌరవించాలన్నారు. మరణించిన దాత కుటుంబ సభ్యులకు గౌరవచిహ్నంగా శాలువా, ప్రశంసాపత్రం, ఒక పుష్పగుచ్ఛాన్ని అందచేసి ప్రభుత్వం తరపున వారిని గౌరవించాలి. ఇందుకోసం దాత ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల వ్యయానికి ప్రభుత్వం అనుమతించింది. అంతిమ సంస్కార వ్యయం కింద రు.10వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందచేయాల్సి వుంటుంది. దాతల కుటుంబ సభ్యులకు ప్రశంసాపత్రాన్ని జ్ఞాపికను కూడా అందచేస్తారు. అవయవ సేకరణ అనంతరం ఆస్పత్రి నుండి దాత నివాసం లేదా స్మశాన వాటికకు భౌతిక కాయాన్ని ఉచితంగా తరలించే ఏర్పాట్లు చేయాలి.

జీవదాత భౌతిక దేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహించటానికి ముందు రాష్ట్రప్రభుత్వం తరపున కార్యక్రమానికి హాజరైన ఉన్నతాధికారి, స్థానికి ప్రజా ప్రతినిధుల వంటి వారు గౌరవ వందనంతో అంతిమ వీడ్కోలు పలకాలని సూచించారు. అనంతరం దాతకు సంబంధించిన ఫొటోతో ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలతో జిల్లా కలెక్టర్ ప్రతికా ప్రకటన జారీ చేయాలని క్రిష్ణబాబు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఎక్సైజ్ పాలసీ అధ్యయనం కోసం బృందం

**గుంటూరు :** నూతన మద్యం పాలసీని తీసుకురావాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. 2014 ? 2024 మధ్య ఎక్సైజ్ పాలసీల మధ్య తేడా, ఎలా ముందుకు వెళ్ళాలన్న దానిపై రాష్ట్ర కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. 2014-19తో పోలిస్తే ప్రస్తుత పాలసీ ఫ్రేమ్‌వర్క్ లోపభూయిష్టంగా లేకుండా, పారదర్శకంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. పర్యవేక్షణలో అంతరాలు, విఫలమైన ఎక్సైజ్ శాఖ పునర్నిర్మాణం, నేరాలు, ఆదాయ నష్టాల పెరుగుదలకు దారి తీశాయని భావిస్తోంది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల మద్యం పాలసీల అధ్యయనానికి కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే రానున్న నెలన్నర రోజుల్లో ఎక్సైజ్ శాఖను మెరుగైన పర్యవేక్షణ, నియంత్రణకై ఏకీక?త పరిపాలన విధానం క్రిందకు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఎక్సైజ్ శాఖను పునర్నిర్మించేందుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరింది. ప్రస్తుతం ఉన్న ఎస్ఈబీని రద్దు చేసి, ఎక్సైజ్ లో కలిపే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది. మద్యం రిటైల్ అమ్మకాలు, ప్రొక్యూర్‌మెంట్, క్వాలిటీ కంట్రోల్, ధరల నిర్ధారణ విధానాలకు సంబంధించి ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నాయి. మంత్రివర్గం తుది ఆమోదానికి ముందు ఎక్సైజ్ శాఖ ప్రతిపాదనను అధ్యయనం చేయడానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. సెప్టెంబర్ 5, 2024 నాటికి ఆమోదం ప్రక్రియను పూర్తి చేసి, 1 అక్టోబర్, 2024 నుండి కొత్త మద్యం విధానం అమలు చేయాలన్నది ఏపీ సర్కార్ లక్ష్యంగా ఉంది. కొత్తగా అమల్లోకి రానున్న నూతన మద్యం విధానంలో రాష్ట్రంలోకి అక్రమ మద్యం రవాణా, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేట్టు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంతేకాక అల్పాదాయ వర్గాల వారికి అందుబాటు ధరలకు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులో ఉంచేందుకు అవకాశం కలుగుతుందని కేబినెట్ అంశాలను వివరించిన మంత్రి పార్థసారథి తెలిపారు. రానున్న 60-65 రోజుల్లో మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పారదర్శకంగా మద్యం సేకరణ విధానాన్ని ఆటోమేటెడ్ సిస్టం క్రింద అందుబాటులోకి తీసుకురానున్నామని అంతేకాక, ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా), బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) మార్గదర్శకాలకు అనుగుణంగా కాంప్రహెన్సివ్ క్వాలిటీ కంట్రోల్ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు మంత్రి పర్థసారథి వివరించారు. అక్రమ మద్యం నియంత్రణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

ఇతర రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న డీ-అడిక్షన్, రిహాబిలిటేషన్ విధానాన్ని అధికారుల బృందం అధ్యయనం చేయనుంది. రాష్ట్రంలో కూడా సమర్థవంతంగా ఆ కేంద్రాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టనుంది. దేశవ్యాప్తంగా అమలవుతోన్న ఉత్తమ విధానాలను తెలుసుకోవడానికి ఈ అధ్యయన బృందాలు పర్యటిస్తున్నాయి. 2019-24లో గత ప్రభుత్వం ఎక్సైజ్ విధానాన్ని అస్తవ్యస్తం చేయడంతో చాలా దుష్పరిణామాలు చోటుచేసుకున్నాయని మంత్రి పార్థసారథి తెలిపారు. ముఖ్యంగా ఐఎంఎఫ్ఎల్ మద్యం అమ్మకాలు 232 లక్షల కేసులకు, బీరు అమ్మకాలు 436 లక్షల కేసులకు పడిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. ఆ సమయంలో సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలు మద్యం అమ్మకాల్లో అన్నివిధాలుగా లబ్ధి పొందాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాక, గత ప్రభుత్వం మద్యం అమ్మకాల సప్లై చైన్ ఉత్పత్తి నుంచి రిటైల్ అమ్మకాల వరకు గుత్తాధిపత్యం చెలాయించిందని, వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు, జాతీయ స్థాయి ప్రముఖ బ్రాండ్ల మద్యాన్ని మార్కెట్ లో అందుబాటులో లేకుండా చేసిందని, నాణ్యత లేని మద్యం అమ్మకాలతో లక్షలాది మంది ప్రజల ఆరోగ్యంపై ప్రతికూలం ప్రభావం చూపించిందని మంత్రి పార్థసారధి తెలిపారు. ఇప్పటికీ చాలా చోట్ల మద్యం దుకాణాల్లో డిజిటల్ లావాదేవీలు తక్కువగా జరుగుతున్నాయి. తక్కువ ధరకు లభించే మద్యం మాయమైంది. డిజిటల్ లావాదేవీలు తప్పనిసరి అన్నది ముఖ్యమంత్రి అభిప్రాయం. దీంతో వీటన్నింటి భాగస్వామ్యంతో కొత్త పాలసీ రాబోతోందని రాష్ట్ర కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారధి వివరించారు.

# దసరా నాటికి కొత్త టీచర్లు

**నల్గొండ :** రాష్ట్రంలో దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు. సెప్టెంబర్ చివరి నాటికి డిఎస్సి ద్వారా ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన డిఎస్సి పరీక్షలు ఈనెల 5వ తేదీతో ముగిసాయి. గత 18వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలను 55 కేంద్రాలలో షిఫ్టుల వారీగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. డిఎస్సి పరీక్షలు ముగిసిన నేపథ్యంలో ఆయా ప్రశ్నాపత్రాలకు సంబంధించిన ప్రాథమిక కీ లను ఒకటి రెండు రోజుల్లో విడుదల చేయనున్నారు. అనంతరం ప్రాథమిక కీ లపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. నిపుణుల కమిటీ అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత ఆయా ప్రశ్నాపత్రాల తుది కీ ఖరారు చేస్తారు. ఈ ప్రక్రియ దాదాపు రెండు వారాలలో ముగియనుంది. ఈసారి ఆన్‌లైన్ విధానంలో డిఎస్సి నిర్వహించిన నేపథ్యంలో తుది కీ ఖరారైన వారం పది రోజుల్లో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంటుంది. అంటే సెప్టెంబర్ నెలలో డిఎస్సి ఫలితాలు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. డిఎస్సి ఫలితాలు వెలువడిన తర్వాత ఆయా పోస్టులకు 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 12వ తేదీన దసరా పండుగ ఉన్నది. సెప్టెంబర్ చివరి నాటికి ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయితే దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు. డిఎస్సి పరీక్షలకు మొత్తం 2,79,957 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 2,45,263(87.61 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు 1,61,745 మందికి 1,37,872 (85.24 శాతం), సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జిటి) పోస్టులకు 88,005కి 81,053 (92.10 శాతం), లాంగ్వేజ్ పండిట్ పోస్టులకు 18,211కు 16,092(88.36 శాతం), పిఇటి పోస్టులకు 11,996కు 10,246(85.41 శాతం) మంది హాజరయ్యారు. రాష్ట్రంలో తొలిసారి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో డిఎస్సి పరీక్ష నిర్వహించారు. ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయి కొత్త టీచర్లు విధుల్లో చేరేంతవరకు ప్రస్తుతం ఉన్న టీచర్లను పాఠశాల విద్యాశాఖ సర్దుబాటు చేసింది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల తర్వాత కొన్ని పాఠశాలల్లో టీచర్లు ఎక్కువగా ఉండగా, మరికొన్ని పాఠశాలల్లో తక్కువగా ఉన్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సమీప పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులను తాత్కాలికంగా సర్దుబాటు చేశారు. కొత్త టీచర్లు వచ్చిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించనున్నారు. కొత్త టీచర్లు విధుల్లో చేరిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయించేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపడుతోంది.

# నందికొట్కూరులో సిద్ధార్థరెడ్డికి చెక్...

**కర్నూలు :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో నందికొట్కూరు నియోజకవర్గంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హవాకు టీడీపీ పూర్తి స్థాయిలో చెక్ పెడుతోంది. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో పసుపు జెండా ఎగిరింది. ఇప్పుడు మున్సిపాలిటీ లో పాగా వేసేందుకు సిద్దమైంది. అందులో భాగంగా మున్సిపాలిటీ లో ఉన్న కౌన్సిలర్లు ను తన వైపు తిప్పుకుంది. మున్సిపాలిటీపై పసుపు జెండా ను ఎగుర వేసేందుకు సిద్దమైంది. గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిది. 13 జిల్లాలుగా ఉన్న రాష్ట్రంలో కేవలం రెండు మున్సిపాలిటీ ల్లో మాత్రమే టీడీపీ విజయం సాధించింది. ఎన్నికల తర్వాత ఈ లెక్కలు మారుతున్నాయి. నంద్యాల జిల్లా నందికొట్కూరులో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ ఖాతాలో ఉన్న నందికొట్కూరు పురపాలక ను ప్రస్తుతం టీడీపీ కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. రెండు మూడు నెలల్లో క్రితం మున్సిపాలిటీలో మెజార్టీ కౌన్సిలర్లు వైసిపి కి గుడ్ బై చెప్పి సైకిల్ ఎక్కారు. మూడేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఏకపక్షంగా మున్సిపాలిటీలను చేజిక్కించుకుంది. అధికారంలోకి కూటమి రావడంతో ఇపుడు టీడీపీ నేతలు పట్టు సాధించుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో మొత్తం 29 వార్డులు ఉండగా వైసీపీ 21,ఇండిపెండెంట్ 7 టిడిపి 1 గా గెలుపొందారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి శాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి కనుసన్నల్లోనే పురపాలక సంఘం నడిచేది. అక్కడ ఎమ్మెల్యేగా ఎవరున్నా కూడా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హవా నడిచేది. అయితే వైసీపీ అధికారం కోల్పోవడం... టీడీపీ అధికారంలోకి రావడంతో వైసీపీ కి చెందిన కౌన్సిలర్లు జంప్ జిలానిలు అయ్యారు. ప్రధానంగా బైరెడ్డి సిద్దార్థ రెడ్డి వర్గంగా ఉన్న మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తో సహా కొంత మంది కౌన్సిలర్లు వైసీపీని వీడి టిడిపి కండువా కప్పుకున్నారు. మరి కొంతమంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో సైకిల్ ఎక్కారు. దింతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వర్గం పూర్తిగా టీడీపీలో చేరిపోయినట్లయిందినంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా గెలుపొందాలన్న సిద్ధార్థ రెడ్డి ఆశీస్సులు కచ్చితంగా కావాల్సిందే. ఎమ్మెల్యే అయినప్పటికీ సిద్ధార్థ రెడ్డి చెప్పిందే అక్కడ నడుస్తుంది అనటంలో అతిగా శక్తి లేదు. మున్ముందు కూడా సిద్ధార్థ రెడ్డి వర్గాన్ని బలహీన పరిచి నందికొట్కూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్‌ను బలపర్చడానికి టీడీపీ నేతలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.

# గ్లామర్ డోస్ పెంచిన ఐశ్వర్య


దక్షిణ భారత చిత్రపరిశ్రమలో ప్రతి ఒక్కరికీ బాగా పరిచయమున్న హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ .కెరీర్ ఆరంభంలో హోమ్లీ గర్ల్‌గా ముద్ర వేసుకున్న ఈమె.. ఇపుడు గ్లామర్ డోస్ పెంచి ప్రతి ఒక్కరినీ ఆశ్చపరుస్తున్నారు. పా. రంజిత్ దర్శకత్వంలో 2011లో వచ్చిన 'అట్టకత్తి' సినిమాలో ఒక మంచి పాత్ర ద్వారా ఐశ్వర్య రాజేష్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'పుత్తగం' సినిమాలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. 'రమ్మి' సినిమాలో విజయ్ సేతుపతి సరసన నటించారు. అయితే, 'కాక్కాము÷-టటై' సినిమా ఆమె సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌లా నిలిచింది. ఫలితంగా కోలీవుడ్ సరిహద్దులను దాటి తెలుగు, మలయాళ భాషల్లో కూడా వరుస అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. మధ్య లేడీ ఓరియంటెడ్ పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'ఫర్హానా'లో ఆమె ఒక ముస్లిం గృహిణిగా, ఇద్దరు పిల్లల తల్లిగా పోషించిన పాత్రకు ప్రశంసలు వచ్చాయి. సినిమాలే కాకుండా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియాలో సైతం ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన తాజా ఫొటోషూట్ ఫొటోలను షేర్ చేస్తూ ఉంటారు. అయితే ఎప్పుడూ కూడా లిమిట్ దాటింది లేదు. కానీ ఇటీవలికాలంలో ఆమెలో చాలా మార్పు కనిపిస్తోంది. ఈ మధ్య ఆమె స్పెషల్ ఫొటో షూట్‌ల పేరుతో ఎక్స్‌పోజ్ చేస్తూ, సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తున్నారు. దీంతో సినీ ప్రేక్షకులే కాదు ఆమె ఫ్యాన్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే, ఇప్పటి వరకు ఆమె హోమ్లీ గర్ల్ గానే కనిపించింది. ప్రేక్షకులు కూడా ఆమెను అలాగే ఇష్టపడుతూ వచ్చారు. కానీ, ఒక్కసారిగా ఇలా గ్లామర్ టచ్ ఇవ్వడంతో ఆమె ఫ్యాన్సే కాదు, నెటిజన్లు కూడా ఆశ్చర్యపోతున్నారు. మరి కాంపిటేషన్‌లో తనూ ఉండాలని అనుకుంటుందో, లేదంటే గ్లామర్ టచ్ ఇవ్వకుంటే అవకాశాలు రావని అనుకుంటుందో తెలియదు కానీ.. తను కూడా ఎక్స్‌పోజింగ్‌కు రెడీ అన్నట్లుగా సిగ్నల్స్ పంపుతుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. హోమ్లీని పక్కనెట్టి గ్లామర్‌ని నమ్ముకుంటున్న ఈ భామకు ముందు ముందు ఎలాంటి అవకాశాలు వరిస్తాయో చూడాలి.



# కెరీర్ చివరి దశలో ఉన్నా: అమీర్ ఖాన్



లాపతా లేడీస్' చిత్రాన్ని శుక్రవారం సాయంత్రం సుప్రీంకోర్టులో ప్రదర్శించారు. ఈ సినిమాను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్‌తో పాటు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు ఇతర రిజిస్ట్రీ అధికారులు వీక్షించారు. వారితోపాటు దర్శకురాలు కిరణ్‌రావు, నిర్మాత అమిర్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ చిత్రం గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు. 'కరోనా సమయంలో షూటింగ్స్ లేక ఇంట్లో ఉన్నప్పుడు నాకొక ఆలోచన వచ్చింది. అప్పుడు నా వయసు 56 ఏళ్లు. కెరీర్ పరంగా చివరిదశ అనిపించింది. మహా అయితే ఇంకో 15 సంవత్సరాలు పని చేస్తా. 70 ఏళ్ల తర్వాత నా లైఫ్ ఎలా ఉంటుందో ఎవరు చెప్పగలరు. ఇన్నేళ్ల కెరీర్‌లో నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఈ దేశం, సమాజం, పరిశ్రమ నాకెంతో ఇచ్చింది.



దానిని తిరిగి ఇవ్వాలనుకున్నా. ఒక నటుడిగా ఏడాదికొక సినిమా మాత్రమే చేయగలను. కానీ, ఒక నిర్మాతగా గొప్ప కథలను ప్రేక్షకులకు అందించాలనుకున్నా. అలా నూతన దర్శకులు, రచయితలు, నటీనటులకు అవకాశం ఇవ్వాలనిపించింది. అందుకు నేను వేసిన తొలి అడుగు 'లాపతా లేడీస్'. ఇలాంటి టాలెంట్‌ను నేను ప్రోత్సహించాలనుకుంటున్నా. ఏడాదిలో ఐదారు చిత్రాలు నిర్మించాలనుకుంటున్నా. ఆ రకంగా ఇలాంటి అద్భుతమైన సినిమాలను సమాజానికి అందించవచ్చని ఆమిర్‌ఖాన్ అన్నారు.కిరణ్‌రావు మాట్లాడుతూ 'ఈ సినిమా అంత సులభంగా పూర్తి కాలేదు. ప్రేక్షకులు దీనిపై ఆదరణ చూపిస్తారా లేదా అనే విషయంలో తొలుత మాకు ఎలాంటి క్లారిటీ లేదు. ఎందుకంటే సినిమా, దానికి సంబంధించిన బిజినెస్ ఎంతో మారింది. ఇందులో స్టార్ హీరోలు, గ్లామర్ రోల్స్ లేవు కాబట్టి దీనిని డైరెక్ట్ ఓటీటీలోనే విడుదల చేయమని చాలామంది ఆమిర్‌కు సలహా ఇచ్చారు. ఎవరు ఎన్ని చెప్పినా మేము దీనిని థియేటర్‌లోనే రిలీజ్ చేసినందుకు ఆనందంగా అనిపించింది. ప్రేక్షకులు మాపై విశేష ఆదరణ చూపించారని అన్నారు. కిరణ్‌రావ్ దర్శకత్వంలో ఆమిర్ ఖాన్ తన సొంత బ్యానర్‌పై తెరకెక్కించిన సినిమా ఇది. 2001లో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువ వధువులు రైలు ప్రయాణంలో తప్పిపోయిన సంఘటనను ఇతివృత్తంగా దీన్ని తెరకెక్కించారు. లింగ సమానత్వాన్ని చాటిచెప్పే ఈ కామెడీ డ్రామా ఇది. ఈ ఏడాది మార్చిలో విడుదలై సినీ ప్రముఖులు, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైనా ఓటీటీలో దీనికి మంచి ఆదరణ లభిస్తోంది. అంతేకాకుండా విడుదలకు ముందుగానే సెప్టెంబరు 8న ఈ సినిమాను ప్రతిష్ఠాత్మక టొరంటో ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (టీఐఎఫ్ఎఫ్) వేడుకలో ప్రదర్శించారు


# ఊటీలో సూర్య చిత్రం షూటింగ్

## స్వల్పంగా గాయపడ్డ హీరో

దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో హీరో సూర్య తన 44 వ సినిమా చేస్తున్న సినిమా శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగినట్లుగా నిర్మాత పాండ్యన్ తెలియజేశారు. ఈ యాక్సిడెంట్‌లో హీరో సూర్యకు స్వల్ప గాయం అయిందని, వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించామని నిర్మాత పాండ్యన్ తెలిపారు. ఈ యాక్సిడెంట్‌లో సూర్య తలకు గాయమైనట్లుగా ఆయన చెప్పుకొచ్చారు. సూర్య44 సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగింది. హీరో సూర్య తలకు చిన్న గాయమైంది. ట్రీట్‌మెంట్ కూడా పూర్తయింది. అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. త్వరలోనే మళ్లీ సూర్య యాక్టివ్‌గా షూటింగ్‌లో పాల్గొంటారు.. అని నిర్మాత రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ సినిమా ఊటీలో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇటీవల అండమాన్‌లో షూటింగ్ పూర్తి చేసుకుని.. మేకర్స్ ఊటీకి షెడ్యూల్ ప్రారంభించారు. ప్రస్తుతం సూర్య సేఫ్‌గా ఉన్నారని, డాక్టర్స్ ఆయనకు విశ్రాంతి అవసరమని చెప్పినట్లుగా తెలుస్తోంది. సూర్య44 సినిమా విషయానికి వస్తే.. గ్యాంగ్‌స్టర్ డ్రామా కోసం టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ కార్తీక్ సుబ్బరాజ్‌తో చేతులు కలిపారు. 2ఆ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్, కార్తికేయ సంతానం వ్యవహరిస్తున్నారు. రీసెంట్‌గా సూర్య బర్త్‌డేని పురస్కరించుకుని ఈ సినిమా నుంచి స్పెషల్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో సూర్య బాడ్ యాష్‌గా కనిపించారు. గ్యాంగ్‌స్టర్‌గా అతని స్టాం÷-రగ్ స్క్రీన్ ప్రెజెన్స్ థ్రిల్లింగ్ రైడ్‌కు హామీ ఇచ్చినట్లుగా ఉంది. సూర్య సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో జోజు జార్జ్, కరుణాకరన్, జయరామ్ వంటి వారు ఇతర పాత్రలలో నటిస్తున్నారు.



# నేడు వరుణ్ తేజ్ మట్కా ఫస్ట్‌లుక్ విడుదల




మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. 2019లో ఆయన నటించిన గద్దలకొండ గణెశిష్ తర్వాత వచ్చిన గని, ఈ3, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాలలో ఒక్క సినిమా కూడా హిట్ కాలేదు. వరుణ్ తేజ్ ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న పాన్ ఇండియా సినిమా మట్కా పైనే ఉన్నాయి. మట్కాతో హిట్ కొట్టి మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు ఈ మెగా హీరో. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగష్టు 11న ఉదయం 11.07 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1958-1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

PRINTED, PUBLISHED AND OWNED BY NALAM SHASHIDHAR, PRINTING AT SHARADHA PRINTERS #3-6-194, SHASTRI ROAD, KARIMNAGAR-505001.
PUBLISHED FROM #9-9-95/1, RAMNAGAR, KARIMNAGAR DISRICT, TELANGANA STATE, PIN-505001, Email id: tgktelugudaily@gmail.com, Editor : NALAM SHASHIDHAR, RNI NO: TELTEL/2014/54796, CELL: 91-9951242422.